PRGI NO: APTEL/26/A1204

# కింగ్

డైలీ న్యూస్ పేపర్


King Daily News Paper

జైత్ర
మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
All Insurances Cashless Available | 24/7 Emergency Services | Ambulance Services
+91 85230 89599 +91 86889 09384
Web: www.jaitrahospitals.com Mail: info@jaitrahospitals.com
Address: Beside ITI, NH 44, Chandra Nagar, Medchal, Telangana 501401.

విజయవాడ, హైదరాబాద్ ఎడిటర్ : కలిదిండి రఘురామ రాజు సంపుటి : 01 సంచిక : 102 శనివారం , జూలై 18 , 2026 , పేజీలు - 8 వెల : 3 /-

## రాష్ట్రాభివృద్ధిలో బ్యాంకులు
# భాగస్వామ్యం కావాలి

- రుణ వితరణ కార్యక్రమంతో వ్యాపారవేత్తలుగా సామాన్యులు
- సంక్షోభంలో ఉన్న రాష్ట్రానికి నిర్మాలాసీతారామన్ సహకారం
- కూటమి వచ్చాక రుణాల రీ- షెడ్యూల్‌తో రూ.1538 కోట్లు ఆదా
- నరసరావుపేట రుణ వితరణ మేళాలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- వివిధ వర్గాలకు రూ.3,216 కోట్లు పంపిణీ చేసిన సీఎం, కేంద్ర మంత్రి





**నరసరావుపేట,జూలై 17:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో బ్యాంకులు భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ప్రజల వద్దకే వెళ్లి రుణాలు అందించటం గర్వకారణమని, బ్యాంకులు రుణాలిచ్చే సంస్థలే కాదని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములన్నారు. రైతు భవిష్యత్తు మార్చడానికి, యువత కలలు నెరవేర్చడానికి, పారిశ్రామికవేత్తల లక్ష్యం నెరవేరడానికి రుణాలు ఎంతో ఉపయోగపడతాయని వ్యాఖ్యానించారు. గత వైసీపీ పాలనంతా సమస్యల సుడిగుండమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు మిగతా2లో...





## భారతీయ రైల్వే చరిత్రలో
# మరో మైలురాయి

- హైడ్రోజన్ రైలుతో నూతన శకం ఆరంభం
- తొలి రైతులను జెండా ఊపి ప్రారంభించిన మోడీ
- అనేక ప్రత్యేకతలతో పర్యావరణహితంగా తయారీ

**న్యూఢిల్లీ,జూలై 17:** దేశంలోనే మొట్టమొదటి హైడ్రోజన్ పవర్డ్ రైలు ను ప్రధాని మోదీ శు క్రవారం హర్యానాలో జెం డా ఊపి ప్రారంభించారు. ఈ రైలు హర్యాలోని జింద్, సోనిపట్ మధ్య (89 కి.మీ) నడవనుంది. పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనాన్ని కాపాడు కోవడానికి రైల్వే వ్యవస్థలో ఇది ఒక చరిత్రాత్మక ముందడుగు అని ఈ సందర్భంగా ప్రధాని మోదీ అన్నారు. స్వదేశీ పరిజ్ఞానంతో దీన్ని తయారు చేయడం దేశ గర్వకారణమని వెల్లడించారు. అధునాతన రైల్వే ఇంజినీరింగ్‌లో దేశ సామర్థ్యాలకు ఇది మిగతా2లో...

# అడవి ఏనుగు పట్టివేత

- ఏనుగును పట్టుకునేందుకు నెల రోజులపాటు ప్రత్యేక ఆపరేషన్
- ఆపరేషన్ కోసం అధునాతన డ్రోన్లు, థర్మల్ సెన్సర్ కెమెరాల వినియోగం
- తుది అంకంలో పాల్గొన్న ఐదు కుంకీ ఏనుగులు, అటవీ సిబ్బంది, పశువైద్య నిపుణులు
- గతంలో అటవీ సెక్షన్ అధికారి శ్రీ సుకుమార్ పై దాడి చేసి గాయపర్చిన ఏనుగు
- గాయాల నుంచి కోలుకుని ఆపరేషన్‌లో పాల్గొన్న శ్రీ సుకుమార్
- ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించిన అటవీ సిబ్బందికి పవన్ అభినందనలు
- సెక్షన్ ఆఫీసర్ శ్రీ సుకుమార్ ధైర్యాన్ని మెచ్చుకున్న ఉప ముఖ్యమంత్రి



**పలమనేరు,జూలై 17:** గత కొంత కాలంగా పలమనేరు పరిసరాల్లో సంచరిస్తూ పంటలను ధ్వంసం చేస్తూ, సమీప గ్రామాల ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఒంటరి మగ అడవి ఏనుగును ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ విజయవంతంగా బంధించింది. ఈ ఏనుగును బంధించేందుకు అటవీశాఖ ఉన్నతాధికారులతో పాటు క్షేత్ర స్థాయి సిబ్బంది నెల రోజులకుపైగా చెమటోడ్చాల్సి వచ్చింది. సుమారు 15 నుంచి 18 సంవత్సరాల వయస్సు కలిగిన మిగతా2లో...




## అమృత్ పథకంలో మంగళగిరి స్టేషన్
# ఆధునీకరణ

- వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ
- దేశ సర్వతోముఖాభివృద్ధికి రైల్వేలు ఎంతో కీలకం: లోకేశ్

**మంగళగిరి,జూలై 17 :** దేశ సర్వతోము ఖాభివృద్ధికి రైల్వేలు ఎంతో కీలకమని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. కనెక్టివిటీ పెరిగితేనే ప్రగతి సాధ్యమవుతుందని చెప్పారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం మిగతా2లో...

# రాష్ట్రంలో 12 కొవిడ్ కేసులు

- నాలుగు జిల్లాల్లో చెదురుమొదురుగా నమోదు
- పూణే ల్యాబ్‌కు జన్యుక్రమ విశ్లేషణ నిమిత్తం 5 నమూనాలు
- జులై ఒకటి నుంచి దేశవ్యాప్తంగా 339 కోవిడ్ కేసుల నమోదు



**అమరావతి,జూలై 17:** రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్‌లో కరోనా మహమ్మారి మళ్లీ కలకలం రేపుతోంది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కొత్తగా కోవిడ్-19 పాజిటివ్ కేసులు నమోదవడంతో ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. తక్షణమే అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే, జూన్ 26వ తేదీ నుంచి జులై 16 వరకు మిగతా2లో...

## రాష్ట్ర సమస్యలపై పార్లమెంటులో
# ప్రస్తావించండి

- నిధులను రాబట్టేందుకు యత్నించండి
- పార్టీ ఎంపిలకు చంద్రబాబు దిశానిర్దేశం



**అమరావతి,జూలై 17 :** తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఆ పార్టీ పార్లమెంటరీ భేటీ జరిగింది. ఈనెల 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అనుసరిం చాల్సిన వ్యూహంపై ఎంపీలతో సీఎం మిగతా2లో...

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల
# ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష



**అమరావతి,జూలై 17 :** ఆగష్టు 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై శు క్రవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. రానున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పటిష్ట నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై మిగతా2లో...



## మాది ఇన్వెస్టర్ల
# ఫ్రెండ్లీ ప్రభుత్వం

- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

**అమరావతి,జూలై 17 :** భారత్ టెక్స్ -2026 ఈవెంట్ లో పాల్గొనడానికి ఢిల్లీ వెళ్లిన రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత మొదటి రోజు బిజీగా గడిపారు. పలువురు జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడిదా రులు, కొనుగోలుదారులతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడుల రాకకు, పరిశ్రమల స్థాపన కు తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహి స్తోందని, ఇన్వెస్టర్లకు ఫ్రెండ్లీ ప్రభుత్వమని తెలిపారు. ప్రభుత్వం తరఫున అన్ని విధాలా అండగా ఉంటామంటూ, ఏపీలో పెట్టుబడులు పెట్టాలని మంత్రి సవిత కోరారు. చేనేత వస్త్రాల కొనుగోలుకు సంబంధించి పలు ఆర్డర్లు సైతం చేనేత, జౌళి శాఖకు వచ్చాయి. 14 నుంచి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అతిపెద్ద అంతర్జాతీయ టెక్స్‌టైల్ ప్రదర్శన భారత్ టెక్స్ -2026 ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ టెక్స్ ఈవెంట్లో రాష్ట్రానికి చెందిన టెక్స్ టైల్స్ ఉత్పత్తుల అమ్మకాలే లక్ష్యంగా మంత్రి సవిత రెండ్రోజుల పర్యటనకు మిగతా2లో...

# రాష్ట్రాభివృద్ధిలో బ్యాంకులు భాగస్వామ్యం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్ట్రానికి తిప్పలు తెచ్చిందని, కూటమి అధికారంలోకి వచ్చాకే ఆ రుణాల్ని కేంద్ర సహకారంతో రీ -షెడ్యూలు చేసి రూ.1,538 కోట్లు ఆదా చేశామని అన్నారు. పలనాడు జిల్లా నరసరావుపేటలో కేంద్ర ఆర్థిక శాఖ, ప్రభుత్వ రంగ బ్యాంకులు సంయుక్తంగా నిర్వహించిన మెగా రుణమేళా కార్యక్రమానికి (క్రెడిట్ అవుట్ రీచ్) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. పలనాడు జిల్లాలో 1,03,246 మంది లబ్ధిదారులకు రూ.3,216 కోట్ల రుణాలను అందజేశారు. ఇందులో భాగంగా 15 వేల మంది డ్వాక్రా మహిళలకు,13,355 మంది పారిశ్రామికవేత్తలకు రుణాలు పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ "పారిశ్రామికవేత్తలుగా మారడానికి పల్నాడు చిరునామా కావాలి. పలనాడు పౌరుషానికి శక్తివంతమైన ఆయుధం ఇస్తున్నాం. క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమం నిర్వహిస్తున్న అందరికీ అభినందనలు. రైతులు, విద్యార్థులు, డ్వాక్రా సంఘాల మహిళలు ఇలా అర్హులైన వారందరికీ రుణం అందించటమే లక్ష్యం. మహిళా సాధికారతకు ఈ క్రెడిట్ అవుట్ రీచ్ ద్వారా ప్రయోజనాలు చేకూరతాయి. రెండేళ్ల క్రితం రాష్ట్రం అంతా సమస్యల సుడిగుండంలో ఉంది. ఏపీలో ఆర్థిక విధ్వంసం చేశారు. కేంద్ర సహకారంతో అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కు ఆకాంక్షలు నెరవేరాయి. వీబీజీ రామ్ జీ కింద కేంద్రం నుంచి రూ.7,707 కోట్లు రాష్ట్రానికి వస్తుంది. రాయలసీమను హార్టీ కల్చర్ హబ్ గా మార్చేందుకు కేంద్రం రూ.40 వేల కోట్లు ఆర్థిక సహకారం అందిస్తుంది.ప్రైవేటు పెట్టుబడులతో కలిపి ఈ ప్రాంతాన్ని ఉద్యాన హబ్ గా మారుస్తాం." అని సీఎం వివరించారు."మహిళలందరికీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదర్శంగా నిలుస్తున్నారు. 10 లక్షల డ్వాక్రా సంఘాలు రూ.29 వేల కోట్ల పొదుపుతో దేశంలోనే మేటిగా నిలిచాయి. రుణాల రీ పేమెంట్ లో 99.5 శాతంతో డ్వాక్రా మహిళలు అగ్రస్థానంలో ఉన్నారు. వారందరినీ మహిళా వ్యాపారవేత్తలుగా మార్చేందుకు వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం చేపట్టాం. బ్యాంకింగ్ లో నిర్మలా సీతా రామన్ చాలా సంస్కరణలు తీసుకొచ్చారు. నష్టాల్లో ఉన్న చిన్న బ్యాంకులను విలీనం చేసి సమర్థ బ్యాంకింగ్ వ్యవస్థకు దోహదం చేశారు. డిజిటల్ బ్యాంకింగ్ విప్లవం, జన్ ధన్ యోజన ద్వారా కోట్లాది బ్యాంకు ఖాతాలు, జీఎస్టీ శ్లాబ్ లను కుదించి పారదర్శక విధానం తెచ్చారు. వికసిత్ భారత్ 2047కు అనుగుణంగా చాలా సంస్కరణలు కేంద్ర మంత్రి నిర్మల తీసుకొచ్చారు. ఈ తరహా క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమాల్ని 6 జిల్లాల్లో నిర్వహించేందు కు తక్షణమే అంగీకరించారు. త్వరలోనే 3 నెలలకు ఒకటి చొప్పున ఈ తరహా కార్యక్రమాలు చేపడతాం." అని ముఖ్యమంత్రి అన్నారుదేశంలోని ప్రతి గ్రామంలోనూ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండాలన్నదే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పమని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాను ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టే సమయానికి బ్యాంకులు ఎన్‌పీఏల సమస్యలతో ఇబ్బందుల్లో ఉండేవని, చిన్న వ్యాపారులు అప్పులు దొరక్క నష్టపోయేవారని గుర్తుచేశారు. చిన్న వ్యాపారుల ఆర్థిక కష్టాలను గుర్తించిన ప్రధాని మోదీ.. ప్రభుత్వమే గ్యారెంటీ ఇచ్చి బ్యాంకుల ద్వారా వారికి సులభంగా రుణాలు అందేలా పథకాలు తెచ్చారని వివరించారు. నేడు బ్యాంకులు స్వయంగా వ్యాపారుల చెంతకే వచ్చి రుణాలు ఇస్తున్నాయని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. మెగా రుణమేళాలో భాగంగా లబ్దిదారులకు ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి రుణ మంజూరు పత్రాలను, చెక్కులను అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ అందజేతయూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.42.16 లక్షల విలువైన అంబులెన్స్‌ను పిడుగురాళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి అందించారు. అలాగే నాబార్డు సౌజన్యంతో డీసీసీబీకి రూ.25 లక్షల విలువైన 2 మొబైల్ డెమో వ్యాన్లు అందించారు. అలాగే విద్యార్థినులకు రూ.17.80 లక్షల విలువైన 301 సైకిళ్లను పంపిణీ చేశారు. పర్యాటక శాఖకు గ్రామీణ బ్యాంక్ తరపున రూ.14 లక్షల విలువైన 2 బ్యాటరీ వాహనాలను అందించారు. వీటిని సీఎం చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం దివ్యాంగులకు ఉచితంగా ట్రై సైకిళ్ల పంపిణీ చేశారు.

# అడవి ఏనుగు పట్టివేత

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఏనుగును వన్యప్రాణి సంరక్షణ చట్టాలకు లోబడి, పశు వైద్య నిపుణులు, అటవీశాఖ ఫీల్డ్ సిబ్బంది పర్యవేక్షణలో బంధించారు. బుధవారం నిర్వహించిన తుది ఆపరేషన్లో ముసలమడుగు క్యాంపు నుంచి వచ్చిన ఐదు కుంకీ ఏనుగులు కూడా పాల్గొని, ఏనుగుని బంధించడంలో కీలకపాత్ర పోషించాయి. గతంలో ఈ ఏనుగు దాడిలో గాయపడిన అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ శ్రీ సుకుమార్ కూడా ఈ ఆపరేషన్ లో పాల్గొనడం గమనార్హం. అత్యంత చాకచక్యంగా ఆపరేషన్ నిర్వహించి విజయవంతంగా పూర్తి చేసిన పీసీసీఎఫ్ శ్రీ పి.వి.చలపతిరావు, అటవీశాఖ సిబ్బందిని, అనంతపురం సర్కిల్ కన్జర్వేటర్ శ్రీమతి యశో దా బాయ్, చిత్తూరు జిల్లా అటవీ అధికారితో పాటు పశువైద్య నిపుణులు, ట్రాకర్లు, మహౌత్ లను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు. గతంలో ఏనుగు దాడిలో గాయపడినప్పటికీ, కోలుకుని ఈ ఆపరేషన్లో పాల్గొన్న శ్రీ సుకుమార్ ధైర్య సాహసాలను మెచ్చుకున్నారు. ప్రజల భద్రత, వన్యప్రాణి సంరక్షణకు సమాన ప్రాధాన్యత ఇస్తూ అటవీశాఖ చేపట్టిన ఆపరేషన్ ను ప్రశంసించారు. పట్టుకున్న ఈ ఏనుగును ముసలమ డుగు క్యాంపుకి తరలిస్తున్నట్టు అటవీశాఖ అధికారులు తెలుపగా, కుంకీగా శిక్షణ ఇచ్చేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారు సూచించారు. ఈ ఏనుగు పలమనేరు సమీప ప్రాంతాల్లో సంచరిస్తూ పదే పదే పంటలను ధ్వంసం చేయడంతోపాటు పరిసర గ్రామాల ప్రజలను భయ భ్రాంతులకు గురి చేసింది. పలుమార్లు జనావాసాల మధ్యకు రాగా, గతంలో చేపట్టిన మళ్లింపు చర్యల్లో పలమనేరు అటవీ విభాగానికి చెందిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీ సుకుమార్ పై దాడి చేసి, తీవ్రంగా గాయపర్చింది. పంటలకు నష్టం కలిగించడం, ప్రజల భద్రత దృష్ట్యా ఈ ఒంటరి మగ ఏనుగును బంధిం చాల్సి వచ్చింది. అందుకోసం సుదీర్ఘకాలం ఏనుగు కదలికలను క్షేత్ర స్థాయి అటవీ సిబ్బంది, ట్రాకర్ల సాయంతో పర్యవేక్షించారు. అప్పట్లో అటవీశాఖ సిబ్బందిపై దాడి చేసినా తర్వాత ఏనుగు ప్రవర్తనలో మార్పు రావడాన్ని గుర్తించారు. అధునాతన డ్రోన్లు, థర్మల్ సెన్సార్ కెమెరాల సాయంతో నెల రోజులుగా ఏనుగు కదలికలను ట్రాక్ చేశారు. గతంలో ఏనుగు దాడి చేసిన సెక్షన్ లోనే జాతీయ రహదారికి సమీపంలో పట్టుకున్నారు. వన్యప్రాణి నిర్వహణ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ, పీసీసీఎఫ్ పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ నిర్వహించారు. ఏనుగుకు మత్తుమందు ఇచ్చే ప్రక్రియను డాక్టర్ నవీన్, అరుణ్ లు సమన్వయం చేయగా, విశ్రాంత ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీ రఘునాథ్ ఆపరేషన్ అనంతర కార్యక్రమాల నిర్వహణను పర్యవేక్షించారు. అనంత సర్కిల్ కన్జర్వేటర్ ఆపరేషన్ ను స్వయంగా పర్యవేక్షిస్తూ కీలక సూచనలు ఇచ్చారు. ఉపముఖ్యమంత్రివర్యుల సూచన మేరకు పట్టుకున్న ఏనుగును ముసలమడుగు కుంకీ శిబిరానికి తరలించారు. అక్కడ పశువైద్య పరీక్షలు పూర్తి చేసిన అనంతరం, ఏనుగు ప్రవర్తనను కొంతకాలం పర్యవేక్షిస్తారు. మనుషులతో మెలిగే అంశంలో సానుకూల దృక్పథం కనబరిస్తే ప్రత్యేక శిక్షణ ఇచ్చి కుంకీగా తీర్చిదిద్దుతారు.

# మాది ఇన్వెస్టర్ల ఫ్రెండీ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

గురువారం ఢిల్లీ చేరుకున్నారు. మొదటి రోజు పలువురు జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులు, కొనుగోలుదారులతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో ప్రపంచ ప్రఖ్యాత గాంచిన వివిధ ప్రాంతాల చేనేత వస్త్రాల ప్రాముఖ్యత తో పాటు ఆయా వస్త్రాల తయారీలో కలంకారీ నైపుణ్యం వినియోగంపైనా వారికి వివరించారు. ముఖ్యంగా రాష్ట్రంలో పెట్టుబడుల స్థాపనకు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత వివరించారు. దేశంలోకి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతానికి పైగా ఏపీకే తరలొస్తున్నాయన్నారు. పెట్టుబడిదారుల్లో విశ్వాసం నెలకొల్పేలా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ అండగా ఉంటున్నారన్నారు. తమది ఇన్వెస్టర్లకు ఫ్రెండ్లీ ప్రభుత్వమని మంత్రి సవిత స్పష్టంచేశారు. భారత్ టెక్స్ 2026లో ఏర్పాటు చేసిన ఏపీ పెవిలియన్ కు విశేష స్పందన లభిస్తోంది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన చేనేత ఉత్పత్తుల కొనుగోలుకు పలువురు జాతీయ, అంతర్జాతీయ కొనుగోలుదారులు ఆసక్తి చూపారు. ముఖ్యంగా చేనేత వస్త్రాలపై కలంకారీ చీరలు, ఇతర ఉత్పత్తులు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. **మంత్రి సవిత వరుస భేటీలు** భారతదేశ అతిపెద్ద అంతర్జాతీయ టెక్స్‌టైల్ ప్రదర్శనకు విచ్చేసిన మంత్రి సవిత పలువురు పెట్టుబడిదారులు, కొనుగోలుదారులతో భేటీ అయ్యారు. అరవింద్ ఫ్యాబ్రిక్ సీఈవో డాక్టర్ పరమ్ షా, భారత్ టెక్స్ 2026 ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ నరేన్ గోయెంకాతో పలు అంశాలపై చర్చించారు. వారితో పలువురు విదేశీ కొనుగోలుదారులతోనూ చర్చలు జరిపారు. రెండోరోజు శుక్రవారం కూడా మంత్రి సవిత భారత్ టెక్స్ ఈవెంట్ లో పాల్గొనబోతున్నారు. సాయంత్రం ఢిల్లీలో ఆధునీకరించిన లేపాక్షి షో రూమ్ ను మంత్రి సవిత ప్రారంభించనున్నారు. అంతకు ముందు ఢిల్లీ పర్యటనకు వచ్చిన మంత్రి సవితకు కేంద్ర హ్యాండ్లూమ్ ఎక్స్ పోర్ట్ ప్రోమోషనల్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్, ఏపీహెచ్డీసీ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరి ప్రసాదరావు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఇతర అధికారులు ఘన స్వాగత పలికారు.

# రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన వైసిపి

## మోడీ ఆశిస్సులు, నిర్మలా సీతారామన్ సహకారంతో గట్టెక్కాం

## బ్యాంకుల క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్

**పల్నాడు,జూలై 17** :రాజకీయాల కోసం ఈ ప్రాంతంలో వైషమ్యాలు పెంచిన వాళ్లను గతంలో చూశామని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ప్రజలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ఒకే రోజున రూ.3 వేల కోట్లను కూటమి ప్రభుత్వం అందించిందని తెలిపారు. శుక్రవారం నరసరావుపేటలో వివిధ ప్రభుత్వ రంగ బ్యాంకుల క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. సిఎం చంద్రబాబుతో పాటు, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యరు. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను వైసీపీ అస్తవ్యస్తం చేసిందని విమర్శించారు. కూటమి వచ్చిన రోజున ఏ పని చేయాలన్నా ఖజానాలో డబ్బు లేని పరిస్థితి ఉండేదని అన్నారు. ప్రధాని మోదీ ఆశీస్సులు, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఆలోచనలతో ఏపీ ఇప్పుడు అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోందన్నారు. ఒక మహిళ ఇంటిని ఎలా తీర్చిదిద్దుతుందో అంతకంటే మెరుగ్గా నిర్మలా సీతారామన్ పని చేస్తున్నారని కొనియాడారు. '2024లో మీరు వేసిన ఒక్క ఓటు వల్లే అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కు, తల్లికి వందనం, ఉచిత బస్సు, గూగుల్ వంటి కంపెనీలు రాక సాధ్యమైంది' అని చెప్పుకొచ్చారు. ఏపీకి ఏ కష్టం వచ్చినా నిర్మలా సీతారామన్ గుమ్మం తలుపు తట్టి సాయం అడుగుతున్నామన్నారు. రాష్ట్రం కోసం ఏం అడిగినా కాదనకుండా పని చేస్తున్నారని తెలిపారు. విశాఖలో ఉక్కు పరిశ్రమ పరిరక్షణకు నిర్మలమ్మ చూపిన చొరవకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్డీయే ప్రభుత్వం రేయింబవల్లు రాష్ట్రం కోసం పని చేస్తోందని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి కేంద్ర పథకాలు చేరాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్ష అని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. మహిళలు, యువత, వ్యాపారాలకు భారీగా రుణాలు ఇస్తున్నామన్నారు. మొదటిసారిగా ట్రాన్స్‌జెండర్లకు బ్యాంకు రుణాలు అందించామని తెలిపారు. అటవి సాగుహక్కు పట్టాలు పొందిన గిరిజనులకు కూడా రుణాలు అందిస్తున్నామని చెప్పారు. బ్యాంకుల్లో ఉన్న డ్వాక్రా సంఘాల డిపాజిట్లకు వడ్డీ చెల్లించాలని.. డ్వాక్రా సంఘాల వారితో 25 మండలాల్లో 25 మెగావాట్ల సౌరవిద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటుకు సహకరించాలని కేంద్ర మంత్రిని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు.



# భారతీయ రైల్వే చరిత్రలో మరో మైలురాయి

(మొదటి పేజీ తరువాయి)

నిదర్శమని కొనియాడారు.ఇదిబొగ్గు, డీజిల్ అవసరం లేకుండా కేవలం హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ టెక్నాలజీతో నడుస్తుంది. ఇది రైలును ముందుకు నడపటానికి హైడ్రోజన్‌ను విద్యుత్తుగా మారుస్తుంది. ఈ ప్రక్రియలో ఉప ఉత్పత్తిగా కేవలం నీటి ఆవిరి మాత్రమే వెలువడుతుంది. దీనివల్ల రైలు నడుస్తున్నప్పుడు కార్బన్ ఉద్గారాలు సున్నాగా ఉంటాయి.పర్యావరణహితంగా 'నమో గ్రీన్‌రైలు' పేరుతో నడిచే ఈ రైలుకు 10 కోచ్‌లు, 3200 హెచ్‌పీ ఇంజిన్ ఉన్నాయి. ఈ రైలు సుమారు గంటకు 110 కి.మీ వేగంతో ప్రయాణిస్తుంది. ఈ రైలులో దాదాపు 2600 మంది ప్రయాణికులు ప్రయాణం చేయవచ్చు. ఈ రైలును చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మించింది. దీంతో హైడ్రోజన్ ఆధారిత రైళ్లను నడుపుతున్న ప్రపంచంలో అతికొద్ది దేశాల సరసన భారత్ నిలిచింది.ప్రపంచంలో మొట్టమొదటి హైడ్రోజన్ రైలు జర్మనీలో నడిపారు. ఆ తరువాత జపాన్, చైనా, యూఎస్‌లలో కూడా హైడ్రోజన్ రైళ్లను ప్రారంభించారు.

# అమృత్ పథకంలో మంగళగిరి స్టేషన్ ఆధునీకరణ

(మొదటి పేజీ తరువాయి)

కింద సరికొత్త హంగులతో మంగళగిరి రైల్వేస్టేషన్‌ను పునర్వ్యవస్థీకరించారు. రూ.12.56 కోట్ల భారీ వ్యయంతో ఆధునికీకరణ చేశారు. శుక్రవారం ఈ స్టేషన్‌ను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి లోకేశ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడారు. దేశ ఆర్థిక, సామాజిక ప్రగతిలో రైల్వేశాఖ కీలకపాత్ర పోషిస్తోంది. దేశాన్ని ఏకం చేసే ఏకైక అతిపెద్ద సంస్థ రైల్వే మాత్రమే. గతంలో రైల్వే వ్యవస్థలో తీవ్ర ఆలస్యాలు, భద్రతా లోపాలు ఉండేవి. కానీ నేడు ప్రధాని మోదీ ఆధ్వర్యంలో 'కవచ్' ఆటోమేటిక్ ప్రొటెక్షన్ వంటి అత్యాధునిక సిస్టమ్స్‌తో దేశంలో అపూర్వమైన రైల్వే విప్లవం నడుస్తోంది. మంగళగిరి నియోజకవర్గానికి రైల్వే పరంగా మరింత ప్రాధాన్యత ఇవ్వాలి. ఇక్కడ మరిన్ని రైళ్లు ఆగేలా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చొరవ చూపాలని కోరుతున్నా. మంగళగిరిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రత్యేక పథకం తీసుకురావాల్సిన అవసరముంది. ఒక ఎంపీ, ఒక ఎమ్మెల్యే కలిసికట్టుగా పనిచేస్తే నియోజకవర్గ అభివృద్ధి ఎలా ఉంటుందో చూపించడానికి నేడు మంగళగిరి ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలిచింది. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులు చూడాలని సీఎం చంద్రబాబే స్వయంగా కుప్పం నేతలకు చెప్పారు. రాజధాని అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం. దీనికోసం రైల్వే, రోడ్డు, ఎయిర్ లైన్ రవాణా వ్యవస్థల అనుసంధానం ఎంతో అవసరం. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా, సాంకేతికంగా వేగంగా అభివృద్ధి చేస్తున్నాం. నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం పక్క రాష్ట్రాల వైపు చూడాల్సిన అవసరం లేకుండా చేస్తాం' అని లోకేశ్ అన్నారు.

# రాష్ట్రంలో 12 కొవిడ్ కేసులు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో మొత్తం 12 కరోనా పాజిటివ్ కేసులు వెలుగు చూశాయి. ఈ కేసులను కడప, విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు జిల్లాల్లో గుర్తించారు. ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, ఈ కేసుల్లో నలుగురు మరణించినట్లు ఆరోగ్య శాఖ వర్గాలు ధ్రువీకరించాయి. మిగిలిన బాధితుల్లో ముగ్గురు ప్రస్తుతం హోం ఐసోలేషన్‌లో ఉండగా, ఇతరులు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు.ఈ పరిణామాల నేపథ్యంలో ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. కరోనా లక్షణాలు కనిపించిన వారికి వెంటనే పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారులను ఆదేశించింది. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, టెస్టింగ్ కిట్లు, ఆక్సిజన్ నిల్వలను సిద్ధంగా ఉంచుకోవాలని స్పష్టమైన సూచనలు ఇచ్చింది. ప్రస్తుతానికి కేసుల సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దని అధికారులు సూచిస్తున్నారు. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నట్లు తెలిపారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

సంబంధిత శాఖల అధికారులకు సిఎస్ ఆదేశాలు జారీ చేశారు.రాజధాని ప్రాంతంలోని ప్రస్తుత పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈసమావేశంలో జిఏడి ముఖ్య కార్యదర్శి జె.శ్యామల రావు, ఎంఏయుడి ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్,ఐజి రాజ కుమారి, డైరెక్టర్ ఐఅండ్పిఆర్ కె.ఎస్. విశ్వనాథన్, అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ లక్ష్మీ పార్థ సారథి,గుంటూరు జిల్లా కలెక్టర్,ఎస్పి ఇతర అధికారులు పాల్గొన్నారు.వర్చువల్ గా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సమస్యలపై పార్లమెంటులో ప్రస్తావించండి

(మొదటి పేజీ తరువాయి)

చర్చించారు. వివిధ అంశాలపై వారికి దిశానిర్దేశం చేశారు. పోలవరం ప్రాజెక్టు పురోగతి, కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, నిర్వాసితుల పునరావాస కార్యక్రమాలు, రాజధాని నిర్మాణ పనులు, మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణపై చంద్రబాబు సూచనలు చేశారు. రాయలసీమకు సాగునీటిని అందించేందుకు చేపట్టాల్సిన గోదావరి-పెన్నా అనుసంధాన పక్రియ, కార్యాచరణపై సీఎం దిశానిర్దేశం చేశారు. దక్షిణ కోస్తా రైల్వేజోన్‌కు సంబంధించిన మౌలిక సదుపాయాలు, రైల్వే భూముల కేటాయింపు, జోన్ పూర్తిస్థాయి కార్యకలాపాల ప్రారంభం అంశాలపై చర్చించారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రవేశపెట్టే వివిధ చట్ట సవరణలు, కొత్త బిల్లుల పట్ల పార్టీ అనుసరించాల్సిన విధానంపై సమావేశంలో చర్చ జరిగింది. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా బిల్లు, ఎస్ఐఆర్ అంశాలపై నేతలతో సీఎం చర్చించారు. సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న దుష్ప్రచారం, ఫేక్ న్యూస్ కట్టడి, వ్యవస్థలపై జరుగుతున్న దాడుల అంశాల్లో పార్లమెంట్ వేదికగా లేవనెత్తే విషయంపై చంద్రబాబు పలు సూచనలు చేశారు. ఎంపీలు తమ నియోజకవర్గాల సమస్యలు, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలపై చర్చించారు.

# గ్రేడ్-2 బీసీ హాస్టల్ వార్డెన్లకు శుభవార్త

● పదోన్నతుల సర్వీస్ రూల్స్ సడలిస్తూ ఉత్తర్వులు



**అమరావతి,జూలై 17** గ్రేడ్-2 బీసీ హాస్టల్ వార్డెన్లకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పదోన్నతుల కల్పనకు సర్వీస్ రూల్స్‌ను సడలిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని 300 మందికి పైగా గ్రేడ్-2 హాస్టల్ వార్డెన్లు పదోన్నతులు పొందే అవకాశం ఉంది. గత కొంతకాలంగా సర్వీస్ రూల్స్ సడలించాలని గ్రేడ్-2 హాస్టల్ వార్డెన్లు ప్రభుత్వాన్ని కోరుతున్న విషయం తెలిసిందే. 2008 నుంచి ఈ అంశంపై వార్డెన్లు సర్కార్‌కు విజ్ఞప్తులు చేస్తూ వస్తున్నారు. తాజాగా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో గ్రేడ్ 2 హాస్టల్ వార్డెన్లకు ఉపశమనం లభించినట్లైంది. ఈ సందర్భంగా తమ సమస్య పరిష్కారానికి కృషి చేసిన మంత్రి సవితకు గ్రేడ్-2 హాస్టల్ వార్డెన్లు ధన్యవాదాలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వ నిర్ణయంతో వార్డెన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

PRGI NO: APTEL/26/A1204
కింగ్
డైలీ న్యూస్ పేపర్
King Daily News Paper


# సంపాదకీయం



## హాట్‌హాట్‌గా సాగనున్న పార్లమెంట్ !

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు సమయం ఆసన్నమైంది. ఈ సమావేవాలు అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకోబోతున్నాయి. ఈ క్రమంలో ఎవవరి వ్యూహాల్లో వారు ఉన్నారు. విపక్ష పార్టీలు కూడా తగిన వ్యూహాలతో సిద్ధం అవుతున్నారు. అధికార పార్టీ వేసే ఎత్తుగడలకు ధీటుగా నిలవాలని ఇండియా కూటిమి సన్నద్ధం అవుతోంది. సోమవారం నుంచి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత జరుగుతున్న సమావేశాలు కాబట్టి ఈసారి హాట్‌హాట్‌గా జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఇక కేంద్ర ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు కాంగ్రెస్ వ్యూహం సిద్ధం చేసింది. అయోధ్య రామ మందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలు, విద్యా వ్యవస్థలో అవ్యవస్థలు, అవినీతి, ధరల పెరుగుదల, విదేశాంగ వైఫల్యాలు వంటి కీలక అంశాలపై మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాలని నిర్ణయించింది. అలాగే నియోజక వర్గాల పునర్విభజన, మంత్రులు-ముఖ్యమంత్రుల తొలగింపుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లులను తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేసింది. డీలిమిటేషన్‌పై అఖిలపక్ష భేటీ జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అయితే అధికార ఎన్‌డిఎ పెద్దగా పట్టించుకోవడం లేదు. గత పార్లమెంట్ సమావేశాలకు ముందు కూడా ఇలాంటి డిమాండ్ వచ్చింది. అయినా కేంద్రం పెద్దగా పట్టించుకోలేదు. పార్లమెంటులో చర్చించే ముందు అఖిలపక్షంతో చర్చించడం ఆనవాయితీ ఉండేది. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత దానిని తుంగలో తొక్కారు. అఖిలపక్షాలు ఏర్పాటు చేయడం, చర్చించడం మోడీకి పెద్దగా ఇష్టం ఉండదని గత 12 ఏళ్లుగా చూస్తున్నాం. ఇకపోతే జూలై 20 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశమై వ్యూహాన్ని ఖరారు చేసుకుంది. రామ మందిర విరాళాల దుర్వినియోగం, ప్రశ్నాపత్రాల లీకులు, విద్యా వ్యవస్థలో క్షీణత, రాజ్యాంగ సంస్థల బలహీనత, రాజకీయ పార్టీల విభజన, అవినీతి, ధరల పెరుగుదల, విదేశాంగ వైఫల్యాలు, ఎథనాల్ మిశ్రమ ఇంధన విధానం, అటవీ నరికివేత, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీల హక్కులపై దాడులు వంటి అంశాలపై మోడీ ప్రభుత్వాన్ని నిలదీస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లి కార్జునఖర్గే తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా డీలిమిటేషన్ బిల్లును మళ్లీ తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్.. ఆరోపించారు. ఏప్రిల్ 17న ప్రభుత్వం రెండు మూడవ వంతు మెజారిటీ సాధించడంలో విఫలమైందని, ఇప్పుడు మరోసారి అదే బిల్లును తీసుకురావాలని చూస్తోందన్నారు. డీలిమిటేషన్ బిల్లును కాంగ్రెస్ గతంలో ఎలా వ్యతిరేకించిందో ఇప్పటికీ అదే వైఖరి కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అలాగే 30 రోజుల పాటు జైలులో ఉన్న మంత్రులు, ముఖ్యమంత్రులను పదవి నుంచి తొలగించే రాజ్యాంగ సవరణ బిల్లును కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తామని వెల్లడించారు. వన్ నేషన్-వన్ ఎలక్షన్ అంశంపై ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ కమిటీ జేపీసీపై కూడా సమావేశంలో చర్చ జరిగినట్లు జైరాం రమేష్ తెలిపారు. అలాగే వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు, ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లు, జాతీయ ఆహార భద్రత చట్టం-2013 సవరణలు వంటి బిల్లులను కూడా కాంగ్రెస్ పూర్తిగా వ్యతిరేకిస్తుందని చెప్పారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వం తీసుకురానున్న శాసనసభ్య కార్యక్రమాల్లో కాంగ్రెస్ మద్దతు ఇవ్వగల బిల్లు ఏదీ కనిపించడం లేదని వ్యాఖ్యానించారు.

మహిళా రిజర్వేషన్‌ను ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్య ఆధారంగానే అమలు చేస్తే కాంగ్రెస్ పూర్తిగా మద్దతు ఇస్తుందని జైరాం రమేష్ స్పష్టం చేశారు. అమిత్ షా రాజకీయ పార్టీలను చీల్చి రెండు మూడవ వంతు మెజారిటీ సాధించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించిన ఆయన.. అది రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి అవమానమని విమర్శించారు. అయితే బీజేపీకి లోక్‌సభలో రెండు మూడవ వంతు మెజారిటీ సాధ్యం కాదని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ సమావేశాలకు ముందు ఇండియా కూటమి సోమవారం వ్యూహ సమావేశం నిర్వహించనుంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం ఆదివారం అన్ని రాజకీయ పార్టీల నేతలతో సమావేశమై వర్షాకాల సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై చర్చించనుంది. జూలై 20 నుంచి ప్రారంభ మయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 13 వరకు కొనసాగే అవకాశం ఉంది. ఈ సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లు, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రుల తొలగింపుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లులతో పాటు పలు కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశం ఉంది. మరోవైపు నీట్ ప్రశ్నాపత్రాల లీక్, రామ మందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలు, పెరుగుతున్న చమురు ధరలు, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం వంటి అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రతిపక్షాలు నిర్ణయించాయి. కేంద్రం కూడా తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నచందంగా వ్యవహరి స్తోంది. దేశం అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నా, వాటిని పెద్దగా పట్టించుకోవడం లేదు. వాటిపై చర్చించి నిర్ణయం తీసుకునే చొరవ కూడా తీసుకోవడం లేదు. మొత్తంగా ఈ సమావేశా ల్లో డీలిమిటేషన్ బిల్లు ప్రవేశ పెడితే ఎలా నెగ్గుకు వస్తారన్నదే ఆసక్తిగా మారింది. మహిళా బిల్లును కలిపే పెడతారా అన్నది తెలియదు. అఖిలపక్షంలో చర్చించేందుకు ఎందుకనో మోడీ ఇష్టపడడం లేదని తెలుస్తోంది. అదేదో పార్లమెంటులోనే చర్చించాలన్నది ఆయన వ్యూహంగా ఉన్నట్లు అర్థం అవుతోంది.



# బిల్లుల పాస్ కోసం బిజెపి వ్యూహం

**• విపక్ష పార్టీలను బుట్టలో వేసుకునే యత్నం • ఈసారి రాజ్యాంగ సవరణ వీగిపోతే బిజెపి పరవు పోయినట్లే...**

**న్యూఢిల్లీ,జులై17:** గత పార్లమెంట్ సమావేశాల్లో మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లులు వీగిపోవడంతో బిజెపి మరింత పట్టుదలగా అడుగులు వేస్తోంది. బిల్లులు ఆమోదింపచేసుకోవడానికి ఇదే సమయమని కమలనాథులు భావిస్తున్నారు. అయితే చర్చల ద్వారా ఏకాభిప్రాయం సాధించేందుకు మాత్రం ఆ పార్టీ ముందుకు రావడం లేదు. గత సెషన్‌లో బిజెపి వ్యూహాత్మకంగా ఉందని అంతా భావించారు. కానీ ఓటింగ్ సమయంలో దానికి వ్యూహం లేదని తేలిపోయింది. ప్రతిపక్ష పార్టీలే ఓ రకంగా వ్యూహాత్మకంగా నిలిచి తమ పట్టును నిలబెట్టుకున్నాయి. దీంతో రాజ్యాంగ సవరణ బిల్లులు బలం లేకపోవడంతో వీగిపో యాయి. ఇప్పుడు మరోమారు ప్రయత్నంలో బిజెపి వ్యూహం ఫలిస్తుందా లేదా అన్న చర్చ నడుస్తోంది. ఈ క్రమంలో లోక్‌సభ సీట్లను 2011 జనాభా లెక్కల ఆధారంగానే పెంచడానికి ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ఎట్టిపరిస్థితు ల్లోనూ నెగ్గించుకోవాలన్న పట్టుదలతో భాజపా నాయకత్వం పనిచేస్తోంది. 2/3వ వంతు ఆధిక్యం లేకపోవడంతో బడ్జెట్ సమావేశాల్లో ఈ బిల్లు వీగిపోవడం అధికారపక్షానికి ఇబ్బందికరంగా పరిణమించింది. తర్వాత ప్రతిపక్షం దూకుడు మొదలుపెట్టింది. ఇటీవల అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడైన తర్వాత రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. తృణమూల్‌కు చెందిన 28 మంది లోక్‌సభ సభ్యుల్లో 20 మంది వేరుకుంపటి పెట్టుకొని అధికారపక్షానికి మద్దతు పలికారు. ఇండియా కూటమితో డీఎంకే తెగదెంపులు చేసుకుంది. ఈ రెండు అవకాశాలను అనుకూలంగా మలచుకునే పనిలో భాజపా నాయకత్వం తలమునకలైంది. ఇదివరకు డీలిమిటేషన్ బిల్లులో సీట్లపెంపు ప్రతిపాదన ఉన్నా దానికి ప్రాతిపదికను పెట్టలేదు. ఈసారి అలాకాకుండా.. రాష్ట్రాల్లో ఇప్పుడున్న సీట్లను 50శాతం మేర పెంచుతామని, దానివల్ల లోక్‌సభలో ప్రాతినిధ్య నిష్పత్తి యథాతథంగా కొనసాగుతుందని భరోసా ఇవ్వడానికి బిజెపి సమాయత్తమైంది. ఈ మార్పునకు ఇప్పటికే ఇండియా కూటమిలోని శరద్‌పవార్ పార్టీ ఆకర్షితమైంది. 50శాతం సీట్లు పెంచేలా బిల్లులో స్పష్టత ఇస్తే మద్దతు ఇవ్వడానికి అభ్యంతరం లేదని ప్రకటించింది. డీఎంకే కూడా వ్యతిరేకించకపోవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. భాజపా నాయకత్వం ఈ అంశంపై అన్ని పార్టీలతో తెరవెనుక మంత్రాంగం నెరపుతోంది. ప్రధానంగా డిఎంకె, శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపిలను బుజ్జగిస్తున్నట్లు తెలుస్తోంది. తృణమూల్ చీలిపోవడం, మరోపార్టీ ఇండియా కూటమికి దూరంగా ఉండటంతో తమకు ఇంతకంటే మంచి తరుణం రాదని భావించి.. మిగిలిన పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నాలను కమలనాథులు ముమ్మరం చేశారు. ఇప్పటికే భాజపా అత్యున్నత నాయకత్వం ప్రధానమంత్రి నివాసంలో దీనిపై చర్చించి వ్యూహరచన చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం లోక్‌సభలో ఎన్డీయే కూటమికి 293 సీట్లున్నాయి. తృణమూల్ నుంచి విడిపోయిన 20 మంది, ఉద్ధవ్‌ఠాక్రే శివసేన నుంచి బయటపడిన ఆరుగురు ఎంపీలను కలిపితే ఆ సంఖ్య 319కి చేరనుంది. శరద్‌పవార్ పార్టీకి చెందిన 8 మంది మద్దతు లభిస్తే 327కి, డీఎంకే అండగా నిలిస్తే ఈ సంఖ్య 349కి చేరుతుంది. 2/3వ వంతు బలమైన 360ని చేరుకోవ డానికి మరో 11మంది అవసరమవుతారు. వైకాపాకు చెందిన నలుగురు, ఒక స్వతంత్ర సభ్యుడు మద్దతు పలకడానికి సిద్ధంగా ఉన్నారు. అంటే ఇంకా ఆరుగురు తక్కువవుతారు. ఒకవేళ డీఎంకే గైర్హాజరైతే సభ సంఖ్యాబలం 518కి తగ్గుతుంది. అప్పుడు హాజరైన వారిలో 346 మంది మద్దతిస్తే చాలు. సభలోని 540 మంది హాజరైతేనే మెజార్టీకి 360 మంది అవసరం అవుతారు. మొత్తంగా బిజెపి వ్యూహం ఫలిస్తుందా లేకపోతే బెడిసి కొడుతుందా అన్నది చూడాలి.

# మారుతున్న మహారాష్ట్ర రాజకీయం

**విలీనం దిశగా ఎన్సీపి వర్గాల చర్చలు**

**మరింత బలహీనంగా ఉద్ధవ్ శివసేన**

**ముంబై,జులై17:** మహారాష్ట్ర రాజకీయాలు రంజుగా సాగుతున్నాయి. అధికార ఎన్‌డిఎ తనకు అనుకూలంగా పరిస్థితులను మార్చుకుంటోంది. అలాగే ఎన్సీపిని బలోపేతం చేసి అంటే రెండు వర్గాలను కలిపి దగ్గరకు తీసుకోవాలని చూస్తోంది. శరద్ పవార్ కూతురు సుప్రియా సులఅఏకు మంత్రి పదవిఐ కట్టబెట్టడం ఖాయంగా కనిపిస్తోంది. ఇకపోతే ఉద్ధవ్ నేతృత్వంలోని శివసేన ఇప్పటికే బలహీన పడింది. ఇదంతా ఒక ఎత్తయితే నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సీపీ)లో ఉత్కంఠ నెలకొనడంతో మహారాష్ట్ర రాజకీయం మరింత ముదురుతోంది. అధికార కూటమికి చెందిన అజిత్ పవార్ వర్గం ఎన్‌సీపీలో, శరద్ పవార్(ఎస్పీ) నేతృత్వంలోని ఎన్‌సీపీ(ఎస్‌పీ)లో అంతర్గత పరిణామాలు వేగంగా మారుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో జరిగిన వరుస భేటీలు ఆ రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఊహాగానాలకు తెరతీస్తున్నాయి. ఎన్‌సీపీ సీనియర్ నేతలు ప్రజాపుల్ పటేల్, సునీల్ తట్కరే ఇటీవల సీఎం ఫడణవీస్‌ను కలవడం కూడా చర్చనీయాంశమైంది. ఆ మరుసటి రోజే డిప్యూటీ సీఎం సునేత్ర పవార్ కుమారుడు, ఎంపీ పార్థ్ పవార్ కూడా ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఈ భేటీలపై అధికారికంగా ఎలాంటి సమాచారం అందకపోయినా.. రాజకీయంగా మాత్రం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక.. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, ప్రజాపుల్ పటేల్, సునీల్ తట్కరేలు ప్రస్తుతం పార్టీ వ్యవహారాల్లో తమకు ప్రాధాన్యం తగ్గిందనే అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. అజిత్ పవార్ మరణానంతరం.. ఆయన సతీమణి సునేత్ర పవార్ పార్టీ బాధ్యతలు చేపట్టగా, కుమారుడు పార్థ్ పవార్ కూడా పార్టీ వ్యవహారాల్లో ఎక్కువగా కల్పించుకుంటుండంతో కొందరు సీనియర్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే.. పార్టీని సరిదిద్దే చర్యలు తీసుకోవాలని ప్రజాఫుల్ పటేల్ ఇటీవల బహిరంగంగా అనడం ఈ వాఖ్యలకు మరింత బలాన్ని చేకూరుస్తోంది. మరోవైపు పార్టీ జాతీయ కార్యదర్శి సచ్చిదానంద్ సింగ్.. సునేత్ర పవార్‌ను పార్టీ అధ్యక్షురాలిగా నియమించడాన్ని ప్రశ్నిస్తూ, ఆ ఎన్నిక చెల్లదని బహిరంగంగా వ్యాఖ్యానించడమూ పార్టీలో అసంతృప్తిని బయటపెట్టింది. మరోవైపు.. ఎస్పీ వర్గానికి చెందిన సీనియర్ నేత జయంత్ పాటిల్ కూడా ఇదే సమయంలో సీఎం ఫడణవీస్‌ను కలవడం రాజకీయ చర్చలకు మరింత ఊతమిచ్చింది. ప్రత్యర్థి వర్గాలకు చెందిన ముగ్గురు కీలక నేతలు ఏకకాలంలో ఇలా సీఎంను కలవడం వెనుక రాజకీయ ప్రాధాన్యం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. యితే.. ఈ సమావేశాలు పూర్తిగా పాలనా అంశాలకే సంబంధించినవని సునీల్ తట్కరే స్పష్టం చేశారు. ఇందులో రాజకీయ కోణమేమీ లేదని, విలీనంపైనా ఎలాంటి చర్చ జరగలేదని ఆయన చెప్పారు. అజిత్ పవార్ జీవించి ఉన్న సమయంలోనే రెండు ఎన్‌సీపీ వర్గాల విలీనంపై చర్చలు జరిగాయని, ప్రస్తుతం అలాంటి ప్రతిపాదనలేమీ లేవని పేర్కొన్నారు. మరోవైపు, ప్రజాపుల్ పటేల్, సునీల్ తట్కరేలు శరద్ పవార్ వర్గానికి చెందిన కొందరు నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారనే ప్రచారం కూడా సాగుతోంది. అయితే శరద్ పవార్ వర్గం ఈ వార్తలను ఖండించింది. తమ పార్టీ ఇప్పటికీ ఇండియా కూటమితోనే కొనసాగుతోందని ఆ పార్టీ ఎంపీ సుప్రియా సూలే స్పష్టం చేశారు. అధికారికంగా ఎలాంటి నిర్ణయం వెలువడకపోయినా, వరుస భేటీలు, పార్టీల్లో పెరుగుతున్న అసంతృప్తి, విలీనం లేదా రాజకీయ పునర్వ్యవస్థీకరణపై వినిపిస్తున్న ప్రచారం మహారాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. రానున్న రోజుల్లో ఈ పరిణామాలు ఎలాంటి మలుపు తిప్పుతాయనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.

# చైనా గురించి ఆయాస పడాలా!



'దీనమ్మ జీవితం' అన్నట్లుగా చైనాలో ఏ పరిణామం జరిగినా మీడియాలో కొందరు పెద్దలకు పండగే. అధినేత షీ జిన్‌పింగ్ మీద తిరుగుబాటు చేసి కొత్త నేతను ఎన్నుకుంటారంటూ గతంలో ఎంత యాగీ చేసిందీ చూశాము. తరువాత తేలుకుట్టిన దొంగల మాదిరి ఉన్నారు. చైనా ప్రభుత్వం, అభివృద్ధి, సాధించిన విజయాల గురించి ప్రకటించినపుడు అవన్నీ ఉత్తుత్తి అంకెలే అని పిట్టకతలు చెబుతారు. తాజాగా తొలి ఆరునెలల్లో ఆర్థిక రంగంలో తలెత్తిన వడిదుడుకుల గురించి ప్రస్తావించి వివరాలను ప్రకటించింది. దీన్ని పట్టుకొని ఇంకేముంది చైనా అధోగతి పాలవుతోందంటూ చిలవలు పలవలుగా వ్యాఖ్యానాలు చేస్తున్నారు. వర్తమాన సంవత్సరంలో తమ వృద్ధి రేటు లక్ష్యం 4.5 నుంచి ఐదు శాతం వరకు నిర్ణయిం చినట్లు ప్రభుత్వం గతంలో ప్రకటించింది. అయితే ఆరు నెలల్లో వృద్ధి రేటు 4.7శాతమే నమోదైంది. మొదటి మూడు నెలల్లో ఐదుశాతం నమోదు కాగా తదుపరి అది 4.3శాతమే అయింది గనుక సంబర పడుతున్నారు. 'ఇంకా ఆరు నెలల సమయం ఉంది, ఇంకా పెరుగుతుందా, తగ్గుతుందా అన్నది అనేక పరిస్థితుల మీద ఆధారపడి ఉంటుంది. తాజా తగ్గుదలను గుణపాఠంగా తీసుకోవాలని' దేశ పౌరులకు ప్రభుత్వం చెప్పింది. ప్రపంచ ఆర్థిక అనిశ్చితి పెరుగుతున్నప్పటికీ ఆరునెలల్లో 4.7శాతం పెరుగుదలను తక్కువ అంచనావేసి చంకలు కొట్టుకొంటే ఆయాసం తప్ప ఇతర దేశాలకు ఒరిగేదేమీ ఉండదు. చైనాలో వృద్ధి రేటు ఎందుకు తగ్గిందో తులనాత్మకంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ప్రపంచ వస్తూత్పత్తి ఫ్యాక్టరీగా పేరు తెచ్చుకున్న చైనా ఇటీవలి కాలంలో తక్కువ ధరల్లో తయారు చేసే వినిమయ వస్తువుల మీద కేంద్రీకరణ తగ్గించింది. అధునాతన సాంకేతిక ప్రక్రియలతో తయారయ్యే, హరిత ఉత్పత్తుల మీద కేంద్రీకరించి పశ్చిమ దేశాలకు సవాలు విసురుతోంది. మార్కెట్‌లో తీవ్రమైన పోటీని ఎదుర్కోవటం అంతతేలిక కాదు, అయినా 'పరుగెత్తి పాలు తాగటం కంటే నిలబడి నీళ్లు తాగటం' మేలన్నట్లు ముందుకు పోతోంది. చిప్స్, మొబైళ్ల తయారీకి ప్రోత్సాహకంగా రూ.1.89లక్షల కోట్లు కేటాయించినట్లు మన కేంద్ర ప్రభుత్వం పన్నెండేండ్ల తరువాత గొప్పగా ప్రకటించింది.అసలు లేనిదాని కంటే కుంటిదో గుడ్డిదో ఏదో ఒక గుర్రం ఉంటే బండిలాగించవచ్చు న్నట్లుగా ఈ చర్యను పరిగణించాలి. వర్తమాన ప్రపంచంలో యంత్రం నుంచి కాఫీ తీసుకోవాలన్నా, యుద్ధ విమానాలను నడపాలన్నా చిప్ కావాల్సిందే. గూగుల్ కృత్రిమ మేధ చెప్పిన సమాచారం ప్రకారం ప్రస్తుతం చైనా రోజుకు 140 కోట్ల చిప్స్ తయారు చేస్తున్నది. మోడీ ప్రకటించిన రాయితీలు అమల్లోకి వచ్చిన తరువాత మన ఉత్పత్తి రోజు 7.5నుంచి ఎనిమిది కోట్ల వరకు పెరుగుతుందట, అప్పటి వరకు చైనా చేతులు ముడుచుకు కూర్చుంటుందా? చిప్స్ తయారీలో ప్రస్తుతం చైనా తిరుగుబాటు ప్రాంతమైన తైవాన్ రాష్ట్రం, అమెరికా, మొత్తంగా ఐరోపా దేశాలు అగ్రస్థానంలో ఉన్నాయి. వాటిని వెనక్కు నెట్టేందుకు చైనా ముందుచూపుతో వ్యవహరిస్తే తిరోగామి ఆలోచనలతో ఉన్న బీజేపీ, దాన్ని సమర్ధించే పార్టీలు దేశాన్ని ఎంత వెనక్కు నెట్టాయో అర్థం చేసుకోవచ్చు.

# జూలై 25న ఆస్పరిలో సీఎం పర్యటన

- పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలి: కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి
- హెలిప్యాడ్, సభా వేదిక,పార్కింగ్ ప్రాంతాల పరిశీలన
- ట్రాఫిక్, భద్రత, ప్రజా సౌకర్యాలపై అధికారులకు ఆదేశాలు



**కర్నూలు జూలై 17** ఈ నెల 25న ఆస్పరి మండల కేంద్రంలో నిర్వహించనున్న "సంజీవని" కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవా రం ఆస్పరిలో ఏర్పాటు చేయనున్న హెలిప్యాడ్, బహిరంగ సభా ప్రాంగణం, పార్టీ క్యాడర్ సమావేశ స్థలం,పార్కింగ్ ప్రాంతాలు, ప్రధాన రహదారులను సంబంధిత అధికా రులతో కలిసి పరిశీలించిన కలెక్టర్, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా అన్ని పనులను గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, వాహనాల రాకపోకలకు అనువుగా ప్రత్యేక పార్కింగ్ స్థలాలు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందస్తు కార్యాచరణ చేపట్టి, అవసరమైన చోట్ల ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేయాలని, ప్రజలకు ముందుగానే సమాచారం అందించాలని పోలీసు అధికారులకు సూచించారు. హెలిప్యాడ్, సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలకు వెళ్లే రహదారులను పరిశీలించిన కలెక్టర్, అవసరమైన మరమ్మ తులను కార్యక్రమానికి ముందే పూర్తి చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. ఈ పరిశీలనలో జాయి ంట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, అడిషనల్ ఎస్పీ హుసేన్ పీరా, ఆర్డీవో చిన్న ఓబులేసు, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పద్మనాభరెడ్డి, జిల్లా టీడీపీ అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ, ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చేత 'సంజీవని' ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

- ఆస్పరి పీహెచ్‌సీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



**కర్నూలు 17:** ఈ నెల 25న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆస్పరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'సంజీవని' కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి శుక్రవారం పీహెచ్‌సీని సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. కార్యక్రమ నిర్వహణ, వైద్య సేవలు, మౌలిక వసతులు, పరిశు భ్రత తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాధారణ ప్రసవాలు అధికంగా జరుగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆస్పరి కేంద్రం ఒకటిగా నిలవడం అభినందనీయమన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఆసుపత్రిలో ప్రతిరోజూ నమోదవుతున్న ఓపీ, నెలవారీ ప్రసవాలు, అందిస్తున్న వైద్య సేవల వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రక్త పరీక్షల గది, సంజీవని అరినా కేంద్రం, మెడికల్ ఆఫీసర్ గది, ఫార్మసీ, ఆరోగ్య మిత్ర హెల్ప్‌డెస్క్, ప్రసూతి వార్డు, ఇతర వార్డులు, ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా మరమ్మత్తులు, పరిశుభ్రత, విద్యుత్, తాగునీరు, సూచిక బోర్డులు తదితర ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పర్యటన విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. **రోగులతో మాట్లాడిన కలెక్టర్** పీహెచ్‌సీకి చికిత్స కోసం వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలోనే మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, పరీక్షలు లేదా మందుల కోసం బయటకు పంపడం లేదని రోగులు చెప్పడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

# కడపలో చలగాటమాడుతున్న కరోనా

- పట్టించుకోని కూటమి ప్రభుత్వం
- వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పి.జయచంద్రారెడ్డి




**కడప జూలై 17:** రాష్ట్రంలో కరోనా రోజురోజుకు చెలగాటమాడుతుందని నిత్యం కేసులు పెరుగుతున్నాయి. కానీ కూటమి ప్రభుత్వం పట్టించుకున్న పాపానా పోలేదని వైయస్సార్ జిల్లా అధికార ప్రతినిధి జయ చంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ లో వైద్య వ్యవస్థ అనేది భ్రష్టు పట్టిపోయిందని తెలిపిందన్నారు. అందులో భాగంగా కడప లో కరోనా చెలగాటమాడుతుంటే జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి గాని జిల్లా అధికార యంత్రాంగం గాని కరోనా పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. తెలంగాణలో 10 లక్షల జనాభా కు 144 మెడికల్ సీట్లు ఉంటే ఆంధ్రప్రదేశ్లో 10 లక్షల జనాభాకు 66 మెడికల్ చిట్లే ఉన్నాయన్నారు. దీనివలన ఆంధ్రప్రదేశ్లో కరోనా రోజు రోజు పెరుగుతుందన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకటి కూడా నెరవేర్చలేదు. కొత్త పింఛన్లు గాని కొత్త ఇల్లు కానీ ఇవ్వలేదు. ప్రతిపక్షాలను కక్ష సాధింపు చర్యలకు చేస్తున్నారు తప్ప ప్రజలకు సేవ చేయడానికి జిల్లా అధికార యంత్రం గాని ఉపయోగించలేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ కమిషన్ల కోసం పనులు చేస్తున్నారే తప్ప ప్రజలకు సేవ చేయలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ సంయుక్త కార్యదర్శి నిరంజన్ రెడ్డి, తేజ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**బిలేకల్ జెడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**

**ఆస్పరి జూలై 17 :** విద్యార్థులు చిన్ననాటి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆస్పరి మండలం బిలేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఆమె విద్యా బోధన, మధ్యాహ్న భోజన పథకం, తాగునీరు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న అన్ని సౌకర్యాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. యూనిఫామ్‌లను మరో రెండు రోజుల్లో పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, పోషకాహారం తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం, విద్యలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సూచించారు. విద్యార్థుల చదువు, స్లిప్



టెస్టులు, పాఠ్యపుస్తకాలపై ఆరా తీసిన కలెక్టర్, ప్రతి పరీక్షను అవకాశంగా తీసుకొని అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలని సూచించారు. తాగునీరు, మరుగుదొడ్ల సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. **జూలై 24 మెగా పేరెంట్స్-డేకు తల్లిదండ్రులను తప్పనిసరిగా ఆహ్వానించాలి** మెగా పేరెంట్స్-డేకు ప్రతి విద్యార్థి తన తల్లిదండ్రులను స్వయంగా ఆహ్వానించాలని కలెక్టర్ సూచించారు. లీప్ యాప్ ద్వారా పిల్లల హాజరు, చదువు, విద్యా



పురోగతిని తల్లిదండ్రులు పరిశీలించాలని తెలిపారు. మొక్కలు నాటి సంరక్షించాలని, సోషల్ మీడియాకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. బాలికలు ఉన్నత విద్యను లక్ష్యంగా పెట్టుకోవాలని, పాఠశాలకు అవసరమైన నాలుగు అదనపు తరగతి గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఆర్డీవో చిన్న ఓబులేసు, తహసీల్దార్ మల్లికార్జున రెడ్డి, ఎంపీడీవో గీతావాణి, ఎంఈవో తిరుమలరావు, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక భవిష్యత్తును కాపాడిన ఆదోని శక్తీ టీం పోలీస్‌లకు అభినందన

**పిల్లల హక్కుల పరిరక్షణ,బాల్య వివాహాల నివారణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత**

**కర్నూలు జిల్లా ఎస్.పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు జూలై 17 :-** బాల్య వివాహాన్ని అడ్డుకుని ఓ మైనర్ బాలిక భవిష్యత్తును కాపాడడంలో కృషి చేసిన ఆదోని కి చెందిన శక్తి బృందం పోలీసు కానిస్టేబుల్ లు కె. రాజేశ్వరి, ఎస్. వీరాంజనేయుల ను జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఇటీవల ఆదోని మండలం ఇస్వి గ్రామానికి చెందిన 8వ తరగతి చదువుతున్న మైనర్ బాలికకు బాల్య వివాహం జరిపేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం అందడంతో, ఆదోని కి చెందిన శక్తి బృందం పోలీసు కానిస్టేబుల్ లు కె.రాజేశ్వరి,ఎస్. వీరాంజనేయులు వెంటనే స్పందించి




ఐసీడీఎస్, రెవెన్యూ, ఆరోగ్య శాఖ, గ్రామ సచివాలయ అధికారులతో సమన్వయం చేసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అనంతరం బాలిక కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, దీనివల్ల బాలిక విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఉంటాయని వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ..పిల్లల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నివారణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. పోలీసులు అవగాహన చేయడంతో కుటుంబ సభ్యులు బాల్య వివాహాన్ని విరమించుకోవడంతో ఒక మైనర్ బాలిక భవిష్యత్తు ను కాపాడడం జరిగిందన్నారు. ఇటువంటి ఘటనలపై పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు కూడా ఎక్కడైనా బాల్య వివాహాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 కు గాని లేదా చైల్డ్ లైన్ 1098 కు గాని, సంబంధిత అధికారులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. పిల్లల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేసి బాల్య వివాహాన్ని అడ్డుకోవడంలో కీలక పాత్ర పోషించిన ఆదోని కి చెందిన శక్తి బృందం పోలీసు కానిస్టేబుల్ లు కె. రాజేశ్వరి, ఎస్. వీరాంజనేయుల ను, సహకరించిన ఇతర శాఖల సిబ్బంది సేవలను కర్నూలు ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళా పియస్ సిఐ మస్తాన్ వలి పాల్గొన్నారు.

# ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అధ్యక్షతన 'దిశా' సమీక్షా సమావేశం

**జిల్లా అభివృద్ధి,పెండింగ్ నిధులపై సమగ్ర చర్చ**

**ఉపాధి హామీ బకాయిలు, పంట బీమా,ఇళ్ల మౌలిక వసతులపై ఎంపీ అవినాష్ రెడ్డి డిమాండ్**




**కడప జూలై 17 :** కడప జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల పర్యవేక్షణ, సమన్వయం కోసం ఏర్పాటు చేసిన "దిశ సమీక్షా సమావేశం" పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్,జెడ్పీ చైర్మన్ రామగోవింద్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డా.సుధా, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డితో పాటు జిల్లా అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన పలు పెండింగ్ అంశాలను కేంద్రం దృష్టికి తీసుకెళు న్నట్లు తెలిపారు. జిల్లాలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి దాదాపు రూ.160 కోట్ల మెటీరియల్ కాంపోనెంట్ బకాయిలు రావాల్సి ఉందని, ఈ బకాయిలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఈ సమావేశం ద్వారా కోరడం జరిగింది. అలాగే,జిల్లా రైతులకు అందవలసిన పెండింగ్ క్రాప్ ఇన్సూరెన్స్ నిధులు రూ.173 కోట్లు ఉన్నాయని వివరించారు. అధికారుల సమాచారం ప్రకారం కేంద్రం తన వంతు వాటాను చెల్లించిందని,రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వాటాను త్వరగా విడుదల చేస్తే ఈ బీమా నిధులు రైతులకు అందుతాయని తెలిపారు. ప్రస్తుతం రైతులు చెల్లిస్తున్న ఖరీఫ్ పంటల బీమా ప్రీమియం గడువును రైతుల విజ్ఞప్తి మేరకు ఈ నెల 24వ తేదీ వరకు పెంచినట్లు కలెక్టర్ ఈ సమావేశంలో వెల్లడించారు. వాతావరణ ఆధారిత పంటల బీమా నిబంధనల్లోని లోపాలను సవరించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సమావేశం ద్వారా ప్రతిపాదనలు పంపుతున్నారు అని ఎంపీ తెలిపారు. ప్రస్తుతం మండలానికి కేవలం రెండు ఆటోమేటెడ్ వెదర్ స్టేషన్లు మాత్రమే ఉన్నాయని,అవి కూడా సరిగ్గా పనిచేయడం



లేదని కాబట్టి ప్రతి గ్రామంలోనూ ఒక వర్కింగ్ వెదర్ స్టేషన్ ఏర్పాటు చేయాలన్నారు. గాలి వేగం 50 కిలోమీటర్ల కంటే ఎక్కువ ఉంటేనే అరటి,మామిడి లాంటి పంటల నష్టపరిహారం ఇస్తామనే నిబంధనను పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు. గాలి వేగంతో సంబంధం లేకుండా, గాలి వల్ల పంట నేలమట్టమై నష్టపోయిందా లేదా అనేదాన్ని మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో 2019-24 మధ్య జిల్లాకు దాదాపు 98,375 ఇళ్లు (దాదాపు లక్ష ఇళ్లు) మంజూరయ్యాయని, అందులో 50 వేలకు పైగా ఇళ్లు పూర్తవ్వగా,మిగిలిన 50 వేల ఇళ్లు ఆర్‌సీ, ఆర్‌ఎల్ వంటి వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వంలో గడిచిన 26 మాసాల్లో ఈ జిల్లాకు కొత్తగా మంజూరైంది కేవలం 1,900 ఇళ్లు మాత్రమేనని పేర్కొన్నారు. అర్హులైన పేదలకు వెంటనే కొత్త ఇళ్లను మంజూరు చేయాలని, జగనన్న హౌసింగ్ కాలనీల్లో నిలిచిపోయిన మౌలిక వసతులైన రోడ్లు,డ్రైన్లు, పైప్‌లైన్లు,విద్యుద్దీకరణ మరియు ఎస్టీపీల పనులను ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కడప (ఒక్కో లేఅవుట్‌లో 6 వేలకు పైగా ఇళ్లు),ప్రొద్దుటూరు (ఒక్కో లేఅవుట్‌లో 10 వేలకు పైగా ఇళ్లు),పులివెందుల (7 వేలకు పైగా ఇళ్లు) హౌసింగ్ లేఅవుట్లలో మౌలిక వసతులు కల్పిస్తేనే ప్రజలు వాటిలోకి వెళ్తారని స్పష్టం చేశారు. జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ హైవే కాకుండా మిగిలిన జాతీయ రహదారులకు సంబంధించి దాదాపు 440 కిలోమీటర్ల రహదారి పనులు జరుగుతున్నాయని తెలిపారు. గత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే ఈ రోడ్లన్నీ స్టేట్ హైవేస్ నుండి నేషనల్ హైవేస్‌గా అప్‌గ్రేడ్ అయ్యి,టెండర్లు పిలిచి పనులు ప్రారంభించబడ్డాయని గుర్తు చేశారు. ప్రస్తుతం భూసేకరణ మరియు ఇతర కారణాల వల్ల నత్తనడకన సాగుతున్న ఈ పనులన్నింటినీ వేగవంతం చేయాలని అధికారులను కోరారు. ఈ విధంగా జిల్లాలోని ప్రధాన సమస్యలు మరియు అభివృద్ధి పనులపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి, కేంద్ర ప్రభుత్వానికి పంపవలసిన సిఫార్సులు మరియు ప్రతిపాదనలను సిద్ధం చేయడం జరిగిందన్నారు.

PRGI NO: APTEL/26/A1204
డైలీ న్యూస్ పేపర్

### నాగోబా దేవస్థానం ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం

## కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**ఇంద్రవెల్లి :** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ గ్రామంలోని గిరిజనుల ఆరాధ్య దైవం నాగోబా దేవాలయాన్ని శుక్రవారం రాష్ట్ర ఎస్టీ, ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిషన్ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మెశ్రం వంశీయులు నాగోబా దేవాలయ చరిత్ర, మెశ్రం వంశీయుల సంప్రదాయాలు,నాగోబా జాతర విశిష్టత, గిరిజనుల ఆచార వ్యవహారాల గురించి వివరించారు. చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ నాగోబా దేవాలయం తెలంగాణ గిరిజనుల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలిచిందన్నారు. నాగోబా జాతర దేశవ్యాప్తంగా గిరిజన సంస్కృతికి ప్రతిబింబమని, గిరిజనుల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచే గొప్ప వారసత్వమని పేర్కొన్నారు. గిరిజన సమాజం తమ మూలాలను, సంస్కృతిని, సంప్రదాయాలను పరిరక్షించుకుంటూ భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కమిషన్ సభ్యులు ఆలయ పరిసరాలను పరిశీలించి, దేవాలయ విశిష్టత, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ, ఎస్సీ కమిషన్ సభ్యులు, మెశ్రం వంశీయుల పెద్దలు, ఆలయ అర్చకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గిరిజన నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాగనూర్ 'ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ'పై ప్రజల ఆగ్రహం



**మాగనూర్:** మండల కేంద్రంలోని ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల తీరుపై మాగనూరు, కృష్ణా ఉమ్మడి మండలాల వినియోగదారులు, వివిధ గ్రామాల లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వంట గ్యాస్ సిలిండర్ సకాలంలో అందక సామాన్య ప్రజలు ఆందోళన చెందుతుంటే, గ్యాస్ ఏజెన్సీ మాత్రం సిలిండర్లను బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటూ అక్రమంగా సొమ్ము చేసుకుంటుదని వారు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.

సాధారణ వినియోగదారులకు 'స్టాక్ లేదు' అని చెబుతున్న ఏజెన్సీ నిర్వాహకులు, గురువారం రాత్రి గ్యాస్ సిలిండర్లను గుట్టుచప్పుడు కాకుండా మక్తల్, ఇతరులకు అక్రమంగా తరలించి, అధిక ధరలకు అమ్ముకున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామాల నుంచి వచ్చే లబ్ధిదారులు గ్యాస్ సిలిండర్ కోసం ఫోన్ చేస్తే ఏజెన్సీ సిబ్బంది, ఆఫీస్ నిర్వాహకులు స్పందించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆఫీస్‌కు వెళ్లి అడిగితే కళ్లముందే స్టాక్ కనిపిస్తున్నా, లేదంటూ అబద్ధాలు చెబుతూ రోజులు తరబడి తిప్పించుకుంటున్నారని వావారు వాపోయారు.వినియోగదారులను తిప్పించుకుంటున్నారే తప్ప సిలిండర్లు ఇవ్వడం లేదని లబ్ధిదారులు అసహనం వ్యక్తం చేశారు. ఈ గ్యాస్ ఏజెన్సీ వచ్చినప్పటి నుంచి తిప్పలు తప్పడం లేదని, డబ్బులు కట్టినా గ్యాస్ ఇవ్వడం లేదని వారు మండిపడ్డారు. ఈ ఏజెన్సీ సర్వీసు, నిర్లక్ష్యపు సమాధానాలకు విసిగిపోయిన పలువురు వినియోగదారులు ఇప్పటికే తమ గ్యాస్ కనెక్షన్లను ఇతర కంపెనీ ఏజెన్సీలకు మార్చుకుంటున్నారు.నిరుపేదలు, గ్రామీణ లబ్ధిదారుల హక్కులను కాలరాస్తూ గ్యాస్ సిలిండర్లను దొంగదారిలో బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్న మాగనూర్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీపై ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని, వినియోగదారులకు సకాలంలో గ్యాస్ అందేలా చూడాలని మండల ప్రజలు కోరారు.

## వరంగల్ నగరంలో భారీ వర్షం



**వరంగల్:** వరంగల్ నగరంలో భారీ వర్షంకురిసింది. భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమ యమయ్యాయి. రోడ్లపై వర్షపు నీరు నిలవ డంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. వర్షాల ప్రభావంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదుం వుతుండటంతో అత్యవస రమైతే తప్ప బయటకు రావొద్దని అధికా రులు, పోలీసులు సూచిస్తున్నారు.

## ఫిఫా వరల్డ్ కప్ జోష్

### హైదరాబాద్‌లో బార్ల వేళల పొడిగింపు




**హైదరబాద్:** ప్రపంచవ్యాప్తంగా ఫుట్‌బాల్ ప్రేమికులను ఎంతగానో అలరిస్తున్న ఫిఫా వరల్డ్ కప్ 2026) ముగింపు దశకు చేరుకుంది. ఈనెల 19న స్పెయిన్, అర్జెంటీనా టైటిల్ కోసం తలపడనున్నాయి. అలానే జులై 18న మూడో స్థానం కోసం ఫ్రాన్స్, ఇంగ్లండ్ పోటీ పడనున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం క్రీడా అభిమానులకు, నగరవాసులకు తీపి కబురు అందించింది. జూలై 18, 19 తేదీల్లో జరిగే అత్యంత కీలకమైన మ్యాచ్‌ల వీక్షణ కోసం హైదరాబాద్ గ్రేటర్ పరిధిలో బార్ల పనివేళలను పొడిగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. జులై 18, 19 తేదీల్లో రాత్రి తెల్లవారుజామున 4:30 గంటల వరకు మద్యం విక్రయాలు జరుపుకోవచ్చు. అలాగే, జూలై 19న జరిగే గ్రాండ్ ఫైనల్ మ్యాచ్ వీక్షణ కోసం 19-20 మధ్య తెల్లవారుజామున 3:00 గంటల వరకు బార్లను తెరిచి ఉంచేందుకు అనుమతినిచ్చారు. ఈ ప్రత్యేక వెసులుబాటు హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి (కమిషనరేట్ల) పరిధిలోని లైసెన్స్ పొందిన 2బీ బార్లు, జ1 క్లబ్బులు,(టూరిజం బార్లు), మైక్రోబ్రూవరీలకు మాత్రమే వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## ఆసిఫాబాద్‌లో దారుణం

### రైల్వే స్టేషన్ సమీపంలో వృద్ధుడి దారుణ హత్య




**కొమురం భీం ఆసిఫాబాద్:** జిల్లాలో దారుణమైన ఘటన చోటుచేసుకుంది. ఆసిఫాబాద్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో ఒక వృద్ధుడిని గుర్తుతెలియని దుండగులు అత్యంత దారుణంగా హత్య చేశారు. నిందితులు వృద్ధుడి తలను, మొండాన్ని వేరు చేసి పడేయడంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగింది. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. ఈ ఘటనతో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు.హత్యకు గల కారణాలు, నిందితుల వివరాలు ఇంకా తెలియరాలేదని పోలీసులు తెలిపారు. పాత కక్షలా లేక మరేదైనా వివాదమా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌తో ఘటనా స్థలంలో ఆధారాలు సేకరిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, మృతుడు ఎవరు అనే విషయాన్ని గుర్తించేందుకు ప్రయత్నిస్తూ విచారణను వేగవంతం చేశారు.

### మంజీరా బ్యారేజ్ గేట్లు రిపేర్ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం

## వృథాగా పోతున్న నీళ్లు



**సంగారెడ్డి:** రాష్ట్రంలో ఓ వైపు కరువు పరిస్థితులు తాండ విస్తుంటే మరోవైపు ఉన్న నీటిని కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవరి హస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మ తులు చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా మంజీరా ప్రాజెక్ట్ విషయంలో కూడా అలాగే ప్రవర్తిస్తున్నది. సంగారెడ్డి జిల్లాలోని మంజీరా బ్యారేజీ గేట్లు, పిల్లర్లకు మరమ్మతులు చేయడంలో కాలయాపణ చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.సరైన నిర్వహణ లేకపోవడం వల్ల బ్యారేజ్ మనుగడ ప్రమాదంలో పడిందని రాష్ట్ర ఆనకట్టల భద్రతా సంస్థ (ఎస్డీఎస్ఓ) సైతం హెచ్చరించింది. అయినప్పటికి పాలకులు పట్టించుకోవడం లేదు. గేట్లు రిపేర్ చేయకపోవడంతో నీళ్లు వృథాగా పోతున్నాయి.

ఎల్‌నినో పరిస్థితి తెలిసి కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై నిపుణుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరికి అస్వస్థత

## బంజారాహిల్స్ కేర్ ఆస్పత్రిలో చికిత్స



**హైదరాబాద్:** రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి అస్వస్థతకు గురయ్యారు. రెండు రోజులుగా తీవ్ర జ్వరం, ఇన్‌ఫెక్షన్లతో బాధపడుతుండటంతో ఆయన్ను హైదరాబాద్ బంజా రాహిల్స్‌లోని కేర్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం మంత్రి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. మరో రెండు రోజులు విశ్రాంతి తీసుకుంటే సరిపో తుందని పేర్కొన్నారు.

## కృష్ణానదిలో ఆగని అక్రమ ఇసుక రవాణా

### కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు చేస్తున్న తహసీల్దార్ ఎస్సై




**మాగనూరు (కృష్ణ) :** నారాయణపేట జిల్లా పరిధిలోని కృష్ణానదిలో రాత్రి వేళ అక్రమ ఇసుక రవాణా యథేచ్ఛగా కొనసాగుతోందని మండల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పలుమార్లు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో అవి అమలవడం లేదని ఆరోపిస్తున్నారు.రాత్రి వేళల్లో భారీ టిప్పర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ముఖ్యంగా తహసీల్దార్ కార్యాలయం స్పందిం చకపోవడంతో అక్రమ రవాణాకు పరోక్షంగా ప్రోత్సాహం లభిస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే కృష్ణ ఎస్సై అండ దండలతోనే ఈ ఇసుక అక్రమ రవాణా కొన సాగుతోందని మండల ప్రజలు ఆరోపిస్తు న్నారు. ఈ ఆరోపణలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని, నిజానిజాలను వెలికితీయాలని ప్రజలు కోరుతున్నారు.కాగా, ఇసుక అక్రమ తవ్వకాల వల్ల ప్రభుత్వం కోట్ల రూపాయల ఆదాయాన్ని నష్టపోతుందని.. నదీ పరివాహక ప్రాంత పర్యావ రణానికి కూడా ఇది తీవ్ర నష్టం కలిగించే ప్రమాదం ఉందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు.

అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని..

నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.


## హెజెలో కంపెనీలో విషాదం

### విషయవాయువులు పీల్చి కార్మికుడు మృతి



**భూదాన్ పోచంపల్లి:** యాదాద్రి భువనగిరి జిల్లాలో విషాదం నెలకొంది. భూదాన్ పోచంపల్లి మండలం ధోతిగూడెం పరిధిలోని హెజేలో ల్యాబొరేటరీస్‌లో రియాక్టర్లను శుభ్రం చేస్తుండగా.. అందులో నుంచి వెలువడిన రసాయన విషవాయువులను పీల్చి కార్మికుడు మృతిచెందాడు. గురువారం సాయంత్రం ఈ ఘటన జరగ్గా.. కంపెనీ యాజమాన్యం ఈ విషయాన్ని బయటకు రాకుండాదాచిపెట్టింది. వివరాల్లోకి వెళితే.. ఏపీలోని అనంతపురం జిలిలా సింగనమల మంలడం ఉల్లికల్లు గ్రామానికి చెందిన అలుమూరు కృష్ణారెడ్డి (42) హెజేలో కంపెనీలో పనిచేస్తున్నాడు. కొత్త మందుల బ్యాచ్ తయారీ కోసం గురువారం సాయంత్రం రికార్టర్లను శుభ్రం చేస్తుండగా అందులో నుంచి వెలువడిన విషయవాయువులను పీల్చడంతో కృష్ణారెడ్డి అక్కడే స్పృహ తప్పి పడిపోయాడు. ఇది గమనించిన తోటి సిబ్బంది ఈ విషయాన్ని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే కృష్ణారెడ్డిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. వనస్థలిపురంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి హుటాహుటిన తరలించగా.. అప్పటికే కృష్ణారెడ్డి మరణించాడని వైద్యులు నిర్ధారించారు.కృష్ణారెడ్డి కుటుంబసభ్యులతో కలిసి హైదరాబాద్‌లోని హయత్ నగర్‌లో నివాసం ఉంటున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా, మృతుడి కుటుంబానికి యాజమాన్యం కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని కృష్ణారెడ్డి బంధువులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సుకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్




**హైదరాబాద్ :** యూత్ డిక్లరేషన్ పేరిట యువతను వంచించిన కాంగ్రెస్ పార్టీని ఎండగట్టడానికి బీఆర్ఎస్ పార్టీ రేపు తలపెట్టిన యువ సంగ్రామ సదస్సు కు హైకోర్టు షంతులతో కూడిన అనుమతులు ఇచ్చింది . శనివారం సరూర్ నగర్ లో జరిగే సదస్సు కోసం ఇప్పటికే బీఆర్ఎస్ యువజన, విద్యార్థి విభాగాలు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాయి.

ఈ సభకు అనుమతి ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు గత రెండు వారాల క్రితమే పోలీసుల ను కోరగా వారి నుంచి ఎలాంటి సమాధానం రాకపోవడంతో బీఆర్ఎస్ నాయకులు కోర్టును ఆశ్రయించారు. అనుమతి విషయం శుక్రవారం కోర్టులో విచారణకు రాగా పరిశీలించిన న్యాయమూర్తి అనుమతి ఇవ్వాలంటూ పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. యువ సంగ్రామ సదస్సు జరగకుండా అడ్డుకోవాలని కుట్రలు చేసిన రేవంత్ సర్కార్‌కు హైకోర్టు మొట్టికాయలు వేసింది. 17 రోజులుగా అనుమతి పై నిర్ణయం ఎందుకు తీసుకోలేదంటూ కోర్టు పోలీసులను ప్రశ్నించింది.

## ఉద్యోగులు పెన్షనర్లకు గుడ్ న్యూస్

## నగదు రహిత వైద్య సేవల ప్రారంభం




**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నగదు రహిత వైద్య సేవల పథకాన్ని ప్రారంభించింది. దీనిని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చీజుసూ పోర్టల్, డిజిటల్ హెల్త్ కార్డులు, జుఎజు ట్రస్ట్ డీడ్‌ను మంత్రులు ఆవిష్కరించారు.ఈ పథకం ద్వారా మొత్తం 17.88 లక్షల మందికి ఆరోగ్య భద్రత లభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా 886 ప్రైవేట్, 114 ప్రభుత్వ ఆస్పత్రుల్లో లబ్ధిదారులకి నగదు రహిత చికిత్స పొందే అవకాశం కల్పించారు. అపోలో, యశోద, కిమ్స్, మెడికవర్, కేర్, కామినేని, కాంటిసెంటల్, స్టార్, బసవతారకం వంటి కార్పొరేట్ ఆస్పత్రుల్లోనూ సేవలు పొందొచ్చు. మొత్తం 1,816 వైద్య, శస్త్రచికిత్స ప్యాకేజీలను ఈ పథకం ద్వారా అమలు చేయనున్నారు. విధానంలో కొనసాగనుంది.

# అంగన్‌వాడీలకు సీఎం చంద్రబాబు గుడ్ న్యూస్




**అమరావతి:** అంగన్‌వాడీ సిబ్బందికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుడ్ న్యూస్ చెప్పారు. వారికి తల్లికి వందనం పథకాన్ని వర్తింపు చేస్తున్నట్లు వెల్లడించారు. టీచర్లు, మినీ టీచర్లు, ఆయాలకు ఈ పథకాన్ని అమలు చేస్తామని ఆయన వివరించారు.

**అంగన్‌వాడీలకు అండగా కూటమి ప్రభుత్వం: మంత్రి సంధ్యారాణి**

అంగన్‌వాడీలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ నిర్ణయంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీల చిరకాల కోరిక నెరవేరిందని అన్నారు. అర్బన్, రూరల్ అంగన్‌వాడీ సిబ్బంది అందరికి ఈ పథకం అమలు అవుతుందని తెలిపారు. అంగన్‌వాడీ సిబ్బందికి మరింత భరోసా కల్పించే నిర్ణయం ఇదని చెప్పారు. అంగన్‌వాడీల సంక్షేమానికి సీఎం ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తారని ఆమె గుర్తు చేశారు. జీతాల పెంపు, గ్రాట్యుటీ తర్వాత 'తల్లికి వందనం' వరం అని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేశ్‌కు మంత్రి సంధ్యారాణి కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్‌వాడీల కుటుం బాల తర ఫున సీఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు. తమను తల్లికి వందనం పథకం పరిధిలోకి తీసుకురావాల ంటూ అంగన్‌వాడీలు కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీనిపై ప్రభుత్వం సానుకూ లంగా స్పందించి.. ఈ నిర్ణయం తీసుకుంది.

# నదుల అనుసంధానాన్ని పట్టిసీమ ద్వారా సాకారం చేసిన సీఎం చంద్రబాబు దేవినేని ఉమా



**విజయవాడ:** డాక్టర్ కేఎల్ రావు కలగన్న గంగా కావేరి నదుల అనుసంధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని సీఎం చంద్రబాబు నాయుడు గోదావరి కృష్ణ నదుల అనుసంధానాన్ని పట్టిసీ మ ద్వారా సాకారం చేశారని మాజీ మంత్రి దేవినేని ఉమా వెల్లడించారు. శుక్రవారం విజయవాడలో ఆయన మాట్లాడుతూ.. గతంలో వైఎస్ జగన్ పట్టిసీమను "వట్టిసీమ" అని విమర్శించారని గుర్తు చేశారు. కానీ ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత అదే పంపుల ద్వారా నీటిని ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు. పట్టిసీమ నిర్మాణం సమయంలో జగన్ మమ్మల్ని అవమాని ంచారని తెలిపారు. జగన్ పాలనలో అదే పట్టిసీమ దిక్కు అయ్యిందని వ్యంగ్యంగా అన్నారు.

అమరావతి నిర్మాణం, పట్టిసీమ విషయంలో అడ్డంకులు సృష్టించడం వల్ల రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలిగిందని దేవినేని ఉమా ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను, కులాలను రెచ్చగొట్టారు.. మా దిష్టి బొమ్మలను దగ్ధం చేశారని అన్నారు. సీఎం చంద్రబాబు అకుంఠిత దీక్షతో మార్చి 2025లో ప్రారంభించి.. సెప్టెంబర్‌లోనే తొలి విడతగా కొంత నీటిని డెల్టాకు మళ్లించారని చెప్పారు. ఆ తర్వాత జగన్ సొంత నియోజకవర్గం పులివెందులకు నీరు అందించి సీఎం చంద్రబాబు చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. రాయలసీమ రతనాల సీమగా మార్చేందుకు అంకురార్పణ చేయడం ద్వారానే పరిశ్రమలు కూడా ఆ ప్రాంతానికి వచ్చాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కూడా పట్టిసీమ ద్వారానే డెల్టాకు నీరు అందించడం దేవుడు రాసిన స్క్రిప్టు అని అభివర్ణించారు. పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీరు అందడం వల్ల చౌడు భూములు కూడా సారవంతంగా మారాయని దేవినేని ఉమా తెలిపారు. దీని వల్ల ఎకరాకు దిగుబడి 50 నుంచి 60 బస్తాలకు పెరిగిందని చెప్పారు. సాగు నీరు సమృద్ధిగా అందడం వల్ల ఎరువుల ఖర్చు తగ్గి, రైతుల ఆదాయం పెరిగిందని వివరించారు. కరువు సమయాల్లో కూడా నీటిని జాగ్రత్తగా మేనేజ్ చేస్తూ చెరువులు నింపడం, నారుమళ్లను కాపాడుకుంటున్నారని పేర్కొన్నారు. ఒకప్పుడు తక్కువ వర్షపాతంతో ఇబ్బంది పడిన రాయలసీమ.. నేడు హార్టికల్చర్ రంగంలో అద్భుతాలు చేస్తోందని వివరించారు. ఉరవకొండ వంటి ప్రాంతాల్లో రైతులు అరటి, చీని (బత్తాయి), కూరగాయలు, పూల సాగు ద్వారా కోటీశ్వరులుగా మారుతున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమా సంతోషం వ్యక్తం చేశారు.

# మంగళగిరి రైల్వేస్టేషన్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన పీఎం మోదీ పాల్గొన్న మంత్రి లోకేశ్




**గుంటూరు జిల్లా :** ఆధునీకరించిన మంగళగిరి రైల్వేస్టేషన్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. రైల్వేస్టేషన్ ప్రారంభోత్సవంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాటాడుతూ.. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద మంగళగిరి రైల్వేస్టేషన్‌ను ఆధునీకరించినట్లు తెలిపారు. వైసీపీ హయాంలో అమరావతిని పట్టించుకోలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో వేగంగా రాజధాని పనులు జరుగుతున్నాయన్నారు. ఏపీని నంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆపలేదని మంత్రి వెల్లడించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమ కూడా ఏపీకి రాలేదన్నారు. పారిశ్రామికవేత్తలు పారిపోయేలా వైసీపీ పాలన సాగిందని విమర్శలు గుప్పించారు. కూటమి పాలనలో ఏపీకి పెద్దఎత్తున పెట్టుబడులు తరలి వస్తున్నాయన్నారు.

ఏపీలో అన్ని ప్రాంతాలకు పరిశ్రమలను తీసుకొస్తున్నామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# ఏపీలో ఎల్‌నినో ప్రభావంపై సీఎస్ సమీక్ష అధికారులకు కీలక ఆదేశాలు



**అమరావతి:** రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ సమీక్ష నిర్వహించారు. ఈరోజు(శుక్రవారం) సచివాలయంలో జరిగిన సమీక్షలో పలు శాఖల అధికారులకు సీఎస్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలూ అప్రమత్తంగా పనిచేసి ప్రాణ, ఆస్తి, పంటల నష్టాన్ని పూర్తిగా నివారించాలన్నారు. హైరిస్క్ రైతు సేవా కేంద్రాలు, మండలాలపై ప్రత్యేక దృష్టి సారించి పరిస్థితులను ప్రతిరోజూ పర్యవేక్షించాలని సూచించారు. రైతులకు నిరంతర సాంకేతిక సలహాలు అందిస్తూ, ప్రత్యామ్నాయ పంటల సాగు, తక్కువ కాలపరిమితి పంటలు, డ్రై సోయింగ్‌ను విస్తృతంగా ప్రోత్సహించాలన్నారు. ప్రత్యామ్నాయ విత్తనాల నిల్వలు ముందుగానే సిద్ధం చేసి, అవసరమైన ప్రాంతాలకు వెంటనే అందుబాటులో ఉంచాలని ఆదేశించారుతేమలేమితో ఆహారానికి పనికిరాని పంటలను పచ్చిమేతగా వినియోగించాలని... పంట అవశేషాల దహనాన్ని పూర్తిగా నిరోధించి పశుగ్రాసంగా ఉపయోగించాలని సీఎస్ సూచించారు. మేత పంటలకు రక్షిత సాగునీరు కల్పించి, పశుగ్రాస కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మిగులు జిల్లాల నుంచి కొరత జిల్లాలకు పశుగ్రాస రవాణా వ్యవస్థను సమర్థంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి మండలంలో కనీసం ఒక పశు శిబిరం ఏర్పాటు చేసి..

పశువులకు తాగునీరు, పశుగ్రాసం, వైద్య సేవలు నిరంతరం అందు బాటులో ఉండేలా చూడాలన్నారు. పశుగ్రాస బ్యాంకులు, మొబైల్ వెటర్నరీ సేవలు, జిల్లా స్థాయి అత్యవసర కార్యాచరణ ప్రణాళికలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని తెలిపారు. అన్ని శాఖలూ సమన్వయంతో పనిచేసి క్షేత్ర స్థాయిలో చర్యల అమలుపై నిరంతరం సమీక్ష నిర్వహిస్తూ.. రైతులు, పశుపోషకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎస్ జి.సాయిప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు.

# అమరావతిలో రివర్ ఫ్రంట్ టూరిజంపై ప్రభుత్వం ఫోకస్



**అమరావతి:** ఏపీ రాజధాని అమరావతిలో రివర్ ఫ్రంట్ టూరిజం అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. అమరావతిలో చేపట్టే టూరిజం ప్రాజెక్టులపై అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏడీసీఎల్) అధికారులతో మంత్రి నారాయణ ఈరోజు(శుక్రవారం) సమీక్ష నిర్వహించారు. అమ్యూజ్‌మెంట్ పార్క్, ఎకో టూరిజం పార్కులను పీపీపీ విధానంలో ఏడీసీఎల్ అభివృద్ధి చేయనుంది. ఈ నేపథ్యంలో అమరావతిలో రోడ్లు, భవనాల నిర్మాణం పూర్తయ్యేసరికి టూరిజం ప్రాజెక్టులు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు సూచనలను పరిగణ నలోకి తీసుకుని పర్యాటకులను ఆకర్షించేలా ప్రాజెక్టులు వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు.

ఇప్పటికే టూరిజం ప్రాజెక్టుల కోసం భూములు కేటాయించిన మిగిలిన సంస్థలు కూడా త్వరగా పనులు ప్రారంభించేలా చూడాలని మంత్రి నారాయణ సూచి ంచారు. ఈ సమీక్షకు అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ లక్ష్మీ పార్థసారథి, అధికారులు హాజరయ్యారు.

# ఏపీ లిక్కర్ రవాణా కేసులో ఈడీ దూకుడు




**అమరావతి:** ఏపీ లిక్కర్ రవాణా కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దూకుడుగా ఉంది. ఈ కేసుకు సంబంధించి ఈడీ విచారణ కొనసాగుతోంది. సిగ్మా సంస్థకు కేటాయించిన కాంట్రాక్టు గడువు ముగిసిన తరువాత కూడా, నిబంధనలు విరుద్ధంగా దీర్ఘకాలికంగా పొడిగించుకుంటూ వెళ్లినట్లు ఈడీ గుర్తించింది. దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం జరిగినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. మద్యం రవాణా కాంట్రాక్టులు దక్కించుకున్న సిగ్మా సంస్థ, ప్రసాద్ ట్రాన్స్ పోర్ట్ పేరుకు మాత్రమే ఉన్నాయని, వీటి ఆర్థిక లావాదేవీలన్ని రాజ్ కసి రెడ్డి, వాసు దేవరెడ్డి చేసినట్లు ఈడీ గుర్తించింది. మద్యం కేసు రవాణా చార్జీలు కింద రూ. 196 వసూలు చేసి, వాటి రవాణా ఖర్చును రూ. 35.57 పెంచారని ఈడీ విచారణలో తేలింది.

దీని ద్వారా వైసీపీ నేతలు రూ. 195.33 కోట్లు లబ్ధిపొందారు. ఈ కుట్రకు రాజ్ కసి రెడ్డి రూపకల్పన చేయగా , నాటి బేవరెజస్ కార్పొరేషన్ ఎండీగా పదవిని అడ్డుపెట్టుకొని వాసు దేవ రెడ్డి కుట్ర అమలు చేసినట్లు ఈడీ గుర్తించింది. సిగ్మా, ప్రసాద్ ట్రాన్స్ పోర్ట్ కంపెనీలు రికార్డ్స్‌లో మాత్రమే పేర్లు ఉన్నాయి. వాటి నిర్వహణ , కాంట్రాక్టు బాధ్యతలు నిర్వహించి రాజ్ కసి రెడ్డి, వాసు దేవా రెడ్డి , వైసీపీ నేతలు లబ్ధి పొందినట్లు ఈడీ అధికారులు విచారణలో వెల్లడైంది

# మోదీ ఆశీస్సులు నిర్మల ఆలోచనలతో పరుగులు పెడుతోన్న ఏపీ పయ్యావుల కేశవ్



**పల్నాడు జిల్లా:** రాజకీయాల కోసం ఈ ప్రాంతంలో వైషమ్యాలు పెంచిన వాళ్లను గతంలో చూశామని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ప్రజలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ఒకే రోజున రూ. 3 వేల కోట్లను కూటమి ప్రభుత్వం అందించిందని తెలిపారు. ఈరోజు(శుక్రవారం) నరసరావుపేటలో వివిధ ప్రభుత్వ రంగ బ్యాంకుల క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను వైసీపీ అస్తవ్యస్తం చేసిందని విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చాక.. ఏ పని చేయాలన్నా ఖజానాలో డబ్బు లేని పరిస్థితి ఉండేదని అన్నారు. ప్రధాని మోదీ ఆశీస్సులు, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఆలోచనలతో ఏపీ ఇప్పుడు అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోందన్నారు. ఒక మహిళ ఇంటిని ఎలా తీర్చిదిద్దుతుందో అంతకంటే మెరుగ్గా నిర్మలా సీతారామన్ పని చేస్తున్నారని మంత్రి కొనియాడారు. '2024 లో మీరు వేసిన ఒక్క ఓటు వల్లే ఏపీకి అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కు, తల్లికి వందనం, ఉచిత బస్సు, గూగుల్ వంటి కంపెనీల రాక సాధ్యమైంది' అని చెప్పుకొచ్చారు. ఏపీకి ఏ కష్టం వచ్చినా నిర్మలా సీతారామన్ ఇంటి తలుపు తట్టి సాయం అడుగుతున్నామని.. రాష్ట్రం కోసం ఏం అడిగినా కాదనకుండా కేంద్ర మంత్రి పని చేస్తున్నారని తెలిపారు. విశాఖలో ఉక్కు పరిశ్రమ పరిరక్షణకు నిర్మలమ్మ చూపిన చొరవకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్డీయే ప్రభుత్వం.. రేయింబవళ్లు రాష్ట్రం కోసం పని చేస్తోందని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

**మహిళలు, యువతకు భారీగా రుణాలు: శ్రీకృష్ణదేవరాయలు**

ప్రతి గ్రామానికి కేంద్ర పథకాలు చేరాలన్నదే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్ష అని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. మహిళలు, యువత, వ్యాపారాలకు భారీగా రుణాలు ఇస్తున్నామన్నారు. మొదటిసారిగా ట్రాన్స్‌జెండర్లకు బ్యాంకు రుణాలు అందించామని తెలిపారు. అటవీ సాగుహక్కు పట్టాలు పొందిన గిరిజనులకు కూడా రుణాలు అందిస్తున్నామని చెప్పారు. బ్యాంకుల్లో ఉన్న డ్వాక్రా సంఘాల డిపాజిట్లకు వడ్డీ చెల్లించాలని.. డ్వాక్రా సంఘాల వారితో 25 మండలాల్లో 25 మెగావాట్ల సౌరవిద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటుకు సహకరించాలని కేంద్ర మంత్రిని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు.


# ప్రియుడితో కలిసి కుమారుడిపై మహిళ దాడి బ్లేడుతో కోసి చిత్రహింసలు




**చిత్తూరు జిల్లా:** వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడనే కారణంతో ఓ చిన్నారిపై కన్నతల్లే దాడి చేసిన ఘటన చిత్తూరు జిల్లా వి.కోటలో చోటుచేసుకుంది. ఏకాంతంగా గడిపేందుకు ఇబ్బందిగా ఉందని ప్రియుడు చెప్పడంతో కుమారుడిపైనే దారుణానికి ఒడిగట్టింది. వి.కోటకు చెందిన మహిళకు ఏడేళ్ల కుమారుడు ఉన్నాడు. ఇటీవల ఎర్రచేనుకు చెందిన రాజుతో ఆమెకు వివాహేతర సంబంధం ఏర్పడింది. దీంతో తరచూ అతను వి.కోటకు వచ్చి సదరు మహిళను కలుస్తూ ఉండేవాడు. ఇద్దరూ ఏకాంతంగా గడిపేవారు. ఈ క్రమంలో వారికి బాలుడు అడ్డుగా అనిపించాడు. ఇదే విషయాన్ని ప్రియుడు ఆ మహిళకు చెప్పగా.. చిన్నారిని ఇంటి నుంచి వెళ్లగొట్టే ప్రయత్నం చేశారు. ఇందుకు అతడిని చిత్రహింసలకు గురి చేయడం ప్రారంభించారు. తరచూ విపరీతంగా కొడుతూ పైశాచిక ఆనందం పొందేవారు. చివరికి ఈరోజు (శుక్రవారం) ఇద్దరూ కలిసి చిన్నారిపై ఏకంగా బ్లేడ్‌తో దాడి చేశారు. ఇష్టమొచ్చినట్లు గాయపరిచారు. చివరికి బాలుడి మర్మాంగాలను కూడా బ్లేడ్‌తో కోశారు. దీంతో చిన్నారి తీవ్ర గాయాలతో అల్లాడిపోయాడు. విపరీతంగా అరుస్తూ ఏడవడం మొదలెట్టాడు.

ఇరుగుపొరుగు వారు హుటాహుటిన చిన్నారి వద్దకు వచ్చి చూడగా.. ఒంటినిండా రక్తపు గాయాలతో కనిపించాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా గ్రామానికి చేరుకున్నారు. వెంటనే బాలుడిని కాపాడి ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు పోలీసులు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, వివాహేతర సంబంధం మోజులో కన్న కొడుకునే అత్యంత ఘోరంగా చిత్రహింసలకు గురిచేసిన తల్లిపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లి అనే పదానికే మచ్చ తెచ్చిందని, ఆమెపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# తక్కువ నాణ్యత పొగాకుకూ గిట్టుబాటు ధర టొబాకో బోర్డుకు మంత్రి అచ్చెన్న ఆదేశాలు



**అమరావతి:** ఎఫ్‌సీవీ పొగాకు కొనుగోళ్లపై వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పొగాకు కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే చర్యలపై సమావేశంలో చర్చించారు. 2026-27లో పొగాకు ఉత్పత్తి ని సుమారు 81 మిలియన్ కిలోలకు పరిమితం చేస్తూ రైతులకు అవగాహన కల్పిస్తామని మంత్రి తెలిపారు. గత నాలుగు రోజులుగా కొనుగోళ్లు ఊపందుకున్నాయని... రోజుకు 8.5 లక్షల కిలోల పొగాకు కొనుగోలు జరుగుతోందన్నారు. ప్రస్తుతం గరిష్ఠ ధర రూ. 250గా ఉందని.. ధర మరింత పెరిగేలా కంపెనీలపై ఒత్తిడి తీసుకురావాలని టొబాకో బోర్డుకు మంత్రి సూచించారు. కొనుగోళ్లు వేగవంతం కావడంతో రైతులకు మరింత మెరుగైన ధర లభించే అవకాశం ఉంటుందన్నారు. తక్కువ నాణ్యత గల పొగాకుకూ గిట్టుబాటు ధర లభించేలా కంపెనీలతో చర్చించాలని టొబాకో బోర్డు చైర్మన్, ఈడీకి మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి పాల్గొన్నారు.

కింగ్
King Daily News Paper
శనివారం, జూలై 18, 2026



# వరల్డ్‌కప్ విజేతలకు ఛాంపియన్‌షిప్
## రింగ్స్ ఫిఫా చరిత్రలో ఇదే తొలిసారి

ఫిఫా వరల్డ్‌కప్ ఫైనల్‌కు రెండు రోజులే ఉంది. సెమీస్‌లో అదరగొట్టిన స్పెయిన్, అర్జెంటీనా టైటిల్ పోరుకు కాచుకొని ఉండగా విజేతలకు ప్రత్యేకమైన బహుమతులు ఇవ్వాలని ఫిఫా ఆలోచిస్తోంది. ప్రపంచకప్ చరిత్రలో తొలిసారిగా 'ఛాంపియన్‌షిప్ రింగ్స్' ఇవ్వాలనుకుంటోంది. అమెరికాలో ప్రతిష్ఠాత్మక బాస్కెట్ బాల్ ఈవెంట్.. ఎన్‌బీఏ లో నెగ్గిన జట్టు ఆటగాళ్లకు ఛాంపియన్‌షిప్ రింగ్స్ ప్రదానం చేస్తారు. ఫిఫా కూడా ఈ ఒరవడికి శ్రీకారం చుట్టాలనుకుంటోంది. అదే జరిగితే.. ఫుట్‌బాల్ ఆటలో ఈ ఉంగరాలు అందుకున్న రికార్డు విజేతలకు సొంతమవ్వనుంది.




అమెరికా, మెక్సికో, కెనడాలు సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఫిఫా వరల్డ్‌కప్ 2026 విజేతలకు జీవితాంతం గుర్తుండిపోయే కానుక లభించనుంది. న్యూయార్స్‌లోని న్యూ జెర్సీ స్టేడియంలో జూలై 19, ఆదివారం జరుగునున్న ఫైనల్లో గెలుపొందిన జట్టుకు ట్రోఫీ బహూకరణ, ఆటగాళ్లకు గోల్డ్ మెడల్స్‌తో పాటు.. ఈసారి ఛాంపియన్‌షిప్ ఉంగరాలు కూడా ఇవ్వనుంది ఫిఫా.

**మొత్తం 2026 ఉంగరాలు**

ఎడిషన్ 2026 కాబట్టి.. మొత్తం 2026 ఉంగరాలు సిద్ధం చేస్తున్నారు. వీటిలో 30 రింగ్స్ విజేతగా నిలిచిన జట్టుకు కాగా.. మిగిలిన 1,996 ఉంగరాలను గుర్తింపు పొందిన సంస్థల ద్వారా అభిమానులకు అమ్మనున్నారు. ఛాంపియన్‌షిప్స్ ఉంగరం ప్రత్యేకంగా ఉండనుంది. దీనికి ఒకవైపు ఫిఫా వరల్డ్‌కప్ ట్రోఫీ ఉంటుంది. రెండోవైపు.. గెలుపొందిన జట్టుకు సంబంధించిన దేశం చిహ్నాం ముద్రించి ఉంటుంది.అలానే ప్రతి ఉంగరానికి వ్యక్తిగత నంబర్ ఉంటుంది. అయితే.. ఫైనల్ అనంతరం విన్నింగ్ టీమ్ కెప్టెన్, కోచ్‌కు తాత్కాలిక ఛాంపియన్‌షిప్ రింగ్స్ ప్రదానం చేస్తారు. సంబురాలు ముగిశాక.. ఆటగాళ్లు, సిబ్బంది వేళ్లకు సరిపోయేలా కస్టమైజ్ చేసిన ఉంగరాలను అధికారికంగా ఫిఫా అందజేయనుంది.

# రోహిత్ శర్మ చివరి వన్డే ఆడబోతున్నాడా




రోహిత్ శర్మ చివరి వన్డే ఆడబోతులండన్: టీమిండియా బ్యాటర్ రోహిత్ శర్మ అంతర్జాతీయ వన్డే కెరీర్ ముగియబోతుందా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇంగ్లండ్‌తో లార్డ్స్‌లో జరిగే మూడో వన్డే అతని కెరీర్‌లో చివరి వన్డే అవుతుందని కొన్ని వర్గాల ద్వారా తెలుస్తోంది. భారత క్రికెట్ సెలెక్టర్లు.. రోహిత్‌కు ఉద్వాసన పలికే ఆలోచనలో ఉన్నట్లు సంకేతాలు అందుతున్నాయి. వచ్చే ఏడాది జరిగే వన్డే వరల్డ్‌కప్‌లో అతనికి చోటు దక్కేది అనుమానంగా ఉంది. దీంతో ఇంగ్లండ్ సిరీస్ అతనికి చివరి అవకాశం అవుతుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. జూన్‌లో ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన వన్డే సిరీస్ కన్నా ముందే రోహిత్‌కు సెలెక్టర్లు ఈ విషయాన్ని చెప్పినట్లు తెలుస్తోంది. వాస్తవానికి రోహిత్ శర్మకు ఇంకా ఆడాలని ఉంది. కానీ కొందరు సెలెక్టర్లు రోహిత్‌ను ఇంగ్లండ్ సిరీస్ తర్వాత శాశ్వతంగా తప్పించాలని భావిస్తున్న విషయాన్ని ప్రధాన కోచ్ గౌతం గంభీర్ పేర్కొన్నట్లు తెలిసింది. ఇంగ్లండ్‌తో జరిగే మూడో వన్డే తర్వాత రోహిత్ రిటైర్ అవుతారా లేక వరల్డ్‌కప్‌లో ఆడేందుకు ఛాన్సు కోసం ఎదురుచూస్తాడా అన్న విషయం ఇంకా తేలాల్సి ఉన్నది.మరో వైపు రోహిత్ శర్మ పేరెంట్స్ లార్డ్స్‌కు వెళ్లారు. రోహిత్ ఫేర్‌వెల్ వన్డే ఆడనున్న నేపథ్యంలో అతని పేరెంట్స్ అక్కడికి వెళ్లినట్లు కొన్ని వార్తలు వ్యాపించాయి. వన్డేల్లో రోహిత్ స్థానంలో జైస్వాల్‌కు పర్మనెంట్ ప్లేస్ ఇవ్వాలని బీసీసీఐ ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది.రోహిత్ శర్మ 287 వన్డేలు ఆడాడు. వీటిల్లో 11757 రన్స్ చేశాడు. దీంట్లో 33 సెంచరీలు, 62 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# శ్రీలంకలో భారత మాజీ
## క్రికెటర్ అరెస్ట్ ఎందుకంటే




భారత అండర్–19 మాజీ క్రికెటర్ మన్‌జోత్ కల్రా అరెస్టయ్యాడు. లంచం కేసులో అతడిని శ్రీలంక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. లంక ప్రీమియర్ లీగ్‌లో ఆటగాళ్లకు రూ.27 లక్షలు లంచం ఇచ్చేందుకు మన్‌జోత్ ప్రయత్నించాడని, అందుకే.. అతడిని అరెస్ట్ చేశారని సమాచారం. ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న ప్రత్యేక దర్యాప్తు బృందం మన్‌జోత్ నుంచి మరిన్ని విషయాలు రాబట్టే పనితో ఉంది. ఎల్‌పీఎల్‌లోని జాఫ్నా కింగ్స్ జట్టుకు సహ యజమానిగా ఉన్న అతడిపై స్క్వాడ్‌లోని ఆటగాళ్లే ఫిర్యాదు చేయడం గమనార్హం.ఒకప్పుడు భారత జెర్సీతో అదరగొట్టిన మన్ జోత్ కల్రా ఇప్పుడు అనూహ్యంగా పోలీసు లకు చిక్కాడు. శ్రీలంక టీ20 లీగ్‌లో జాఫ్నా కింగ్స్ జట్టు సహ యజమానిగా ఉన్న మన్‌జో త్ ఆటగాళ్లకు లంచం ఇవ్వబోయాడని పలువురు క్రికెటర్లు ఫిర్యాదు చేయడమే అందుకు కారణం. జాఫ్నా కింగ్స్ స్క్వాడ్‌లోని భానుక రాజపక్స, అవిష్క ఫెర్నాండో, దునిత్ వెల్లలాగే పోలీసులకు అతడిపై కంప్లైంట్ ఇచ్చారు.ఓ ఆటగాడికి రూ.27 లక్షలు (శ్రీలంక కరెన్సీలో 9.5 మిలియన్స్) ఇచ్చేందుకు మన్‌జోత్ సిద్ధపడ్డాడని క్రికెటర్లు పోలీసులకు తెలిపారు. దాంతో, కొలంబోలోని హోటల్‌లో అతడిని వారు అదుపులోకి తీసుకున్నారు. ఐదు జట్లు.. 24 మ్యాచులతో సాగే లంక ప్రీమియర్ లీగ్ ఆగస్టు 8న ముగియనుంది.

**వయసు తప్పుగా చూపి**

ఢిల్లీలో జన్మించిన మన్‌జోత్ కల్రా.. దేశవాళీ క్రికెట్‌లో మెరిసి సెలెక్టర్ల దృష్టిలో పడ్డాడు. 2018 అండర్–19 వరల్డ్‌కప్ ఫైనల్లో ఆస్ట్రేలియాపై శతకంతో మెరిసిన మన్‌జోత్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు. ఇక ఐపీఎల్‌లో ఢిల్లీ డేర్‌డెవిల్స్‌కు ఆడిన అతడిపై బీసీసీఐ నిషేధం విధించింది.అండర్–16, అండర్–19లో ఆడేందు కు మన్‌జోత్ తన వయసు తప్పుగా చూపిన ందుకు అతడిపై వేటు పడింది.

దాంతో, భారత్‌లో ఆడే పరిస్థితులు లేకపోవడంతో అతడు స్పోర్ట్స్ ఆంత్రోప్రెన్యూర్‌గా మారాడు.

లంక ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ ఆరంభానికి ముందు మన్‌జోత్ జాఫ్నా కిం గ్స్ యాజ మాన్యంలో ఒకడిగా చేరాడు.

# మూడో వన్డేకు వాషింగ్టన్
## సుందర్ దూరం



**లండన్:** ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందం. ఇంగ్లండ్‌తో జరిగే మూడో వన్డేకు దూరం కానున్నాడు. ఆదివారం ఈ మ్యాచ్ జరగనున్నది. కార్డిఫ్‌లో సెకండ్ వన్డే జరిగిన సమయంలో సుందర్ గాయపడ్డాడు. మ్యాచ్ మధ్యలో అతనికి కాలికి చికిత్స చేయాల్సి వచ్చింది. ఇంగ్లండ్ చేజింగ్ సమయంలో అతను ఫీల్డింగ్ చేయలేదు. సుందర్ గైర్హాజరు వల్ల.. అతని స్థానంలో కుల్దీప్ యాదవ్ తుది జట్టులో చేరే అవకాశాలు ఉన్నాయి. రెండో వన్డేలో కేవలం 2 రన్స్ మాత్రమే సుందర్ చేశాడు. ఇన్నింగ్స్ బ్రేక్ సమయంలో అతను ఫిజియో వద్ద చికిత్స చేయించుకున్నాడు. తొడకండరాలు పట్టేయడం వల్ల సుందర్ ఆ మ్యాచ్‌లో త్వరగా ఔటైనట్లు బ్యాటింగ్ కోచ్ సీతాంశు కోటక్ తెలిపాడు. ఫస్ట్ వన్డేలో అర్థ సెంచరీ చేసిన సుందర్ రెండో వన్డేలో మాత్రం విఫలం అయ్యాయి. ఆల్‌రౌండర్లు నితీశ్ రెడ్డి, హార్దిక్ పాండ్యా లేకపోవడంతో.. లార్డ్స్ వన్డేలో కుల్దీప్‌కు ఛాన్స్ వచ్చే అవకాశం ఉన్నది.

# ఐసీసీ నిర్ణయం నిరాశపరిచింది
## కొత్త ఫార్మాట్‌తో మేము నష్టపోతాం




క్రికెట్‌ను మరింత ఆసక్తికరంగా మార్చాలనే ఉద్దేశంతో అంతర్జాతీయ క్రికెట్ మండలి తీసుకున్న వరల్డ్‌కప్ ఫార్మాట్ మార్పు నిర్ణయాలపై వ్యతిరేకత వస్తోంది. రాబోయే వన్డే ప్రపంచకప్(2027)లో కొత్తగా 'సూపర్ సిరీస్', సూపర్ 7 వంటివి తమ పాలిట విలన్ అవుతాయని అసోసియేట్ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.వన్డే వరల్డ్‌కప్ 2027 ఫార్మాట్ మార్చడాన్ని నెదర్లాండ్స్ కెప్టెన్ స్కాట్ తప్పుబట్టాడు. ఈ కొత్త ఫార్మాట్‌తో తాము నష్టపోతామని పేర్కొ న్న డచ్ సారథి ఐసీసీ మరోసారి ఆలోచన చేయాలని సూచించాడు. 'ఏ దేశానికైనా వరల్డ్‌కప్ వంటి మెగా టోర్నీకి అర్హత సాధిం చడమే అతి పెద్ద విజయం. ఎన్నో సంవత్స రాలు ప్రణాళికలు వేసుకొని ప్రపంచకప్ ఆడాలనుకోగా.. అర్హతలు మారిస్తే ఎలఐసీసీ నిర్ణయం మమ్మల్ని నిరా శకు గురి చేసింది. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభివృద్ధికి ఎంతో చేస్తున్నామని ఐసీసీ చెబుతుంటుంది. కానీ, ఇలాంటి నిర్ణయాలు అసోసియేట్ దేశా లకు కఠినంగా మారుతాయి. ప్రపంచంలోని ఉత్తమ జట్లతో మేము పోటీపడడాన్ని మరింత కష్టతరం చేస్తాయి' అని స్కాట్ ఎడ్వర్డ్స్ పేర్కొన్నాడు.డచ్ ఆటగాడు మ్యాక్స్‌వెల్ ఓ డౌడ్.. ఐసీసీ కొత్త ఫార్మాట్‌పై నిప్పులు చెరిగాడు. 'చిన్నజట్లకు సూపర్ సిరీస్ అని ఐసీసీ చెబుతోంది. దీని ప్రకారం అసోసియేటెడ్ దేశాలు వరల్డ్‌కప్‌కు అర్హత సాధించేందుకు మూడేళ్లు 50 ఓవర్ల క్రికెట్ ఆడాలి. అనంతరం క్వాలిఫయర్ దాటేందుకు ముక్కోణపు సిరీస్ ఆడాల్సి వస్తుంది' అని డౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇప్పటివరకూ నెదర్లాండ్స్ జట్టు ఐదు వరల్డ్‌కప్‌లు ఆడింది. 1996, 2003, 2007, 2011, 2023లో ఆడిన డచ్ జట్టు ఒక్కసారి కూడా గ్రూప్ దశ దాటలేదు. మొత్తంగా 29 మ్యాచుల్లో నాలుగే నాలుగు విజయాలతో సరిపెట్టుకుంది.

# ఆట స్థలంలో అస్తిత్వ అజెండా బ్యానర్లు
## చేతి బ్యాండ్లతో అగ్గిరాజేస్తున్న ఆటగాళ్లు




నువ్వా నేనా' అన్నట్టు మైదానంలో సాగే పోరాటంలో విజయగర్జన చేసేది కొందరైతే.. పరాజయం బాధతో తలవాల్చేసే ముఖాలు మరొకొందరివి. ఏళ్లుగా ఆట స్థలం ఎన్నో భావోద్వేగాలకు చిరునామా అవుతోంది. గేమ్ పూర్తయ్యాక ప్రపంచమంతా తమవైపే చూస్తున్న వేళ.. గుండెలో రగిలే బాధను.. ఏళ్లుగా పరిష్కారమవ్వని సమస్యలను బ్యాన ర్లుగా ప్రదర్శిస్తున్నారు. విశ్వమంతా తమ అస్తి త్వ అజెండాను చాటుతున్నారు కొందరు. ఇదివరకు జాతివివక్షను నిరసిస్తూ.. 'బ్లాక్‌లైవ్స్ మ్యాటర్స్', స్వలింగ సంపర్కులకు మద్దతుగా 'ఎల్జీబీటీ' పోస్టర్లు మైదానంలో వెలిశాయి. తాజాగా ఫిఫా వరల్డ్‌కప్ సెమీఫైనల్లో ఇంగ్లండ్‌పై విజయం అనంతరం అర్జెంటీనా ఆటగాళ్లు వివాదాస్పద ఫ్లెక్సీని చూపడం ప్రస్తుతం నెట్టింట వైరలవుతోంది.

హాకీ, క్రికెట్, టెన్నిస్, అథ్లెటిక్స్, ఫుట్‌బాల్.. ఆట ఏదైనా ప్రపంచమంతా అభిమానులుంటారు.

వరల్డ్‌కప్ వంటి మెగా టోర్నీ అనుకోండి.. జనాలు కళ్లప్పగించి చూసే స్తారు. స్టేడియంలో ప్రేక్షకులు, టీవీల ముం దు కోట్లాదిమంది నరాలు బిగబట్టి మ్యాచ్ చూస్తుంటారు. ఇదే అదనుగా ఆటగాళ్లు తమ ఇష్టాలను, కొందరు తమ ప్రాంత సమస్యలను యావత్ లోకానికి చెప్పాలనుకుంటున్నారు. మరికొందరు ధిక్కార స్వరాన్ని వినిపిస్తున్నారు.

# నిషేధిత డ్రగ్‌తో దొరికిన పాకిస్థాన్ ఆల్‌రౌండర్
## మూడు నెలల నిషేధం



పాకిస్థాన్ సీనియర్ ఆల్‌రౌండర్ మొహమ్మద్ నవాజ్ పై నిషేధం పడింది. ఐసీసీ నిషేధిత డ్రగ్ తీసుకున్నందుకు అతడు మూడు నెలలు సస్పెండ్ అయ్యాడు. భారత్, శ్రీలంక వేదికగా ముగిసిన టీ20 ప్రపంచకప్‌లో నవాజ్ డోపింగ్ నిరోధక నియమాలను ఉల్లంఘించాడు. ఈ విషయంపై విచారణ చేపట్టిన ఐసీసీ.. నవాజ్‌పై నిషేధం విధించింది. అయితే.. అతడు పునరావాస కేంద్రంలో చికిత్సకు అంగీకరించడంతో సస్పెన్షన్‌ను ఒక నెలతో సరిపుచ్చింది ఐసీసీ.ఈ ఏడాది ముగిసిన టీ20 వరల్డ్‌కప్‌లో పాకిస్థాన్ క్రికెటర్ మొహమ్మద్ నవాజ్ నిషేధిత డ్రగ్ తీసుకున్నాడు. ఐసీసీ ఆధ్వర్యంలోని డ్రగ్స్ నిరోధక సంస్థ జాబితాలోని కార్బాక్సీ–టీహెచ్‌సీను నవాజ్ ఉపయోగించాడు. కొలంబోలో ఫిబ్రవరి 7న నెదర్లాండ్స్‌తో మ్యాచ్ అనంతరం పాక్ ఆల్‌రౌండర్ ఈ డ్రగ్ వినియోగించాడు. అతడి రక్త నమూనాల్లో ఈ డ్రగ్ కనిపించడంతో ఐసీసీ డ్రగ్ నిరోధక సంస్థ విచారణ చేపట్టింది. విచారణలో తన పొరపాటును అంగీకరించిన నవాజ్.. తాను శక్తికోసం ఈ నిషేధిత డ్రగ్‌ను తీసుకోలేదని వెల్లడించాడు. అయినా సరే అతడిపై మూడు నెలలు నిషేధం విధించింది ఐసీసీ. మే 1వ తేదీ నుంచి నవాజ్‌పై నిషేధం అమలులోకి రావాలి. అయితే.. ఐసీసీ అనుమతి ఉన్న కేంద్రంలో డ్రగ్స్ నుంచి బయట పడే చికిత్స తీసుకునేందుకు అంగీకరించాడు. ఫలితంగా.. మూడు నెలలను కాస్త ఒక నెలకు కుదించింది ఐసీసీ. ఇప్పటికే పాక్ ఆటగాడు రెండున్నర నెలలు సస్పెన్షల్‌లో ఉన్నాడు. ఐసీసీ సూచన మేరకు చికిత్స తీసుకున్నందున అతడిపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయనుంది అత్యున్నత క్రికెట్ మండలి. అంతేకాదు.. వరల్డ్‌కప్‌లో నెదర్లాండ్స్‌తో మ్యాచ్, ఆ తర్వాతి మ్యాచుల్లో నవాజ్ ప్రదర్శన (పరుగులు, వికెట్లు)ను పరిగణనలోకి తీసుకోవద్దని ఐసీసీ ఇప్పటికే నిర్ణయించింది.

# గౌతమ్ గంభీర్, విరాట్ కోహ్లీ రోజు
## మాట్లాడుకుంటారు సితాంశు కోటక్




**హైదరాబాద్ :** టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మధ్య విభేదాలు పొడచూపాయని సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నేపథ్యంలో టీమిండియా బ్యాటింగ్ కోచ్ సితాంశు కోటక్ స్పందించారు. వారిద్దరి మధ్య ఎలాంటి విభేదాలు లేవని కోటక్ కొట్టిపారేశారు. విరాట్, గంభీర్ ప్రతిరోజూ చాలాసార్లు మాట్లాడుకుంటారని తెలిపారు. గురువారం కార్డిఫ్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో వన్డేలో వీరిద్దరూ 10 గురువారం కూడా వాళ్లిద్దరు సుమారు పది సార్లు మాట్లాడుకొని ఉంటారని పేర్కొన్నారు. ఇద్దరి మధ్య సంబంధాలు చాలా బాగునాయని ఆయన తెలిపారు.తొలి వన్డేకు ముందు బర్మింగ్‌హామ్‌లో జరిగిన టీమిండియా ప్రాక్టీస్ సెషన్‌లో కోహ్లీ, గంభీర్ మాట్లాడుకోకుండా దూరంగా ఉన్న టెలివిజన్ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయిన కొద్ది రోజులకే కోటక్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అలాగే కోహ్లీ ఈ ఏడాది మే నెలలో కోహ్లీ 2027 వన్డే ప్రపంచ కప్ ఆడాలనే తన ఆకాంక్షను మరోసారి స్పష్టం చేశారు. విరాట్‌కు నిరూపించుకోవడానికి ఇక ఏమీ మిగలలేదని పేర్కొన్నారు. జట్టుకు ఉపయోగపడినంత కాలం ఆడాలని కోరుకుంటున్నట్లు సితాంశు తెలిపారు. కాగా, ఇంగ్లండ్‌తో ఆదివారం లార్డ్స్‌లో జరిగే సిరీస్‌లో చివరి వన్డే తర్వాత, కోహ్లీకి సెప్టెంబర్‌లో స్వదేశంలో వెస్టిండీస్‌తో జరిగే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఆడనున్నాడు.

